

మట్టి గణపతిని పూజించాలి..

పర్యావరణాన్ని రక్షించాలి

తోపుడు బండిపై మట్టి వినాయకుడి రూపంలో 'నేనుసైతం' సుభానీ

బండిని నెట్టుకుంటూ వెళ్తూ భార్య సలీమా వినూత్న ప్రచారం..

మానుకోటలో ఆకట్టుకున్న ముస్లిం దంపతుల ప్రదర్శన

2

మట్టి గణపతి రూపంలో ప్రచారం నిర్వహిస్తున్న సుభానీ

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



20
మహబూబాబాద్
బుధవారం 23, ఆగస్టు 2017



జిల్లా కేంద్రమైనా..
ఏదీ..ప్రగతి జాడ?!

- 300 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడ్ ఇంకెన్నడు..?
- తలాపునే మున్నేరు...తాగేందుకు నీరు కరువు
- పట్టణంలో పడకేసిన పారిశుధ్యం
- క్రీడలకు పుట్టినిల్లులో కానరానీ స్టేడియాలు

3

జిల్లా కేంద్రమైనా.. పెద్దగా ఒరిగిందీ లేదు..మార్పు జరిగిందీ లేదు..అన్నచందంగా తయారైంది మానుకోట పట్టణం పరిస్థితి. గ్రామ పంచాయతీ స్థాయి నుంచి అంచలంచెలుగా జిల్లా కేంద్రం హోదాకు చేరుకున్నా పట్టణాన్ని పాత సమస్యలే పట్టి పీడి స్తున్నాయి. తగినన్ని నిధుల కేటాయింపు జరగక పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికీ అనేక కాలనీల్లో ముక్కుమూసుకుని వెళ్లాల్సిన పరిస్థితే. తాగునీటి తంటాలు తప్పడం లేదు. విద్యా, వైద్యం,పట్టణాభివృద్ధి, క్రీడలు ఇలా ఏ రంగానికి చెప్పుకోదగిన స్థాయిలో నిధుల కేటాయింపు దక్కలేదు. నూతన మంజూరీలా ముచ్చటే బంగారమైంది. జిల్లా కేంద్రం ఆస్పత్రిలో 300పడకల అప్‌గ్రేడ్ హామీ అటకెక్కింది. కొత్తగా ఒక్కరైలు కూడా ఆగలేదు. నేతల హామీలు నీటి మూటలుగా మారి మానుకోట మునుపు ఎట్లున్నది.. ఇప్పుడు గట్లనే ఉన్నది..

– మహబూబాబాద్‌టౌన్

వాహనంతో పాటు హెల్మెట్ కొనివ్వండి



సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్

పిల్లలు ధరించేలా తల్లిదండ్రులే బాధ్యత తీసుకోవాలి..

మానుకోటను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి..

సదస్సులో కలెక్టర్ ప్రీతిమీనా

పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ హెల్మెట్ బైక్ ర్యాలీ

పాల్గొన్న 200 మంది సిబ్బంది, 300మంది యువకులు

7



మహబూబాబాద్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్మెట్ ర్యాలీ

గొర్రెలు.. మాయం

- ఉప్పరపల్లిలో లబ్ధిదారుల వద్ద లేని గొర్రెలు
- అమ్ముకున్నారని ప్రచారం
- ఎమ్మెల్యే దత్తత గ్రామంలో అవకతవకలు

2



గతనెల 27న ఉప్పరపల్లిలో గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్ (ఫైల్)

జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలు..

- త్వరలో రూ.17లక్షలతో లిఫ్ట్ ఏర్పాటు
- కలెక్టర్ ప్రీతిమీనా
- వార్డులన్నీ కలియతిరిగి పరిసరాల పరిశీలన
- పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచన

2

మూగ జీవాల దరికి వైద్యసిరి..

- త్వరలో అందుబాటులోకి రానున్న సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి వరంగల్ జిల్లాకు 10 వాహనాల కేటాయింపు

సెంటర్‌స్ప్రెడ్‌లో..

గొర్రెలు మాయం!



ఉప్పరపల్లిలో లబ్ధిదారుల వద్ద లేని గొర్రెలు
అమ్ముకున్నారని ప్రచారం
ఎమ్మెల్యే దత్తత గ్రామంలో అవకతవకలు

కేసముద్రం : గొల్ల, కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పెంపకం పథకంలో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం దెబ్బతింటోంది. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలు మాయమయ్యాయి. ఈ పథకంలో పంపిణీ చేసేందుకు గొర్రెల కొరత ఉన్నప్పటికీ మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ దత్తత గ్రామం కావడంతో ఆయన ప్రత్యేక చొరవ తీసుకుని జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఈ గ్రామానికి డ్రాలో ఉన్న లబ్ధిదారులకు అత్యధిక యూనిట్ల గొర్రెలను సరఫరా చేయించారు. ఇప్పటికే మొదటి దఫాలో 48 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేయగా రెండో దఫాలో మరో 15 యూనిట్లు వచ్చేందుకు సిద్ధమయ్యాయి. యూనిట్‌కు లబ్ధిదారుడి తరపున రూ.31,250లు చెల్లిస్తే మిగతా 75శాతం డబ్బులు రూ. 93,750 ప్రభుత్వం భరించి వెరసి రూ.1,25,000 విలువైన 20గొర్రెలు, 1పోతు అందజేస్తారు. గ్రామంలో 292 మందిలో సగం మందికి తొలి దశలో ఇవ్వాల్సి ఉంది. ఇందులో భాగంగా గతనెల 27న 48 యూనిట్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

15 యూనిట్లకు పైగా కనిపించని గొర్రెలు..

ఎమ్మెల్యే పంపిణీ చేసిన ఒకటి, రెండు రోజులకే 15 యూనిట్లకు పైగా లబ్ధిదారుల వద్ద గొర్రెలు కనిపించడంలేదు. కొందరు ఒక్కో యూనిట్‌ను రూ.60 వేలకు పైగా విక్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. మరికొందరు మాత్రం తమ బంధువుల వద్ద పెంచుతున్నట్లు సమాచారం. కొన్ని యూనిట్ల గొర్రెలు వ్యాన్‌లోంచి గ్రామంలో దిగుమతి కాకుండానే విక్రయానికే వెళ్లాయని పలు ఆరోపణలు వస్తున్నాయి. అయితే గొర్రెల పెంపకందారులు మాత్రమే గొర్రెల పెంపకందారుల సొసైటీల్లో సభ్యత్వం తీసుకోవాల్సి ఉండగా ప్రభుత్వం ఇచ్చే రూ.93,750 రాయితీ కోసం ఇతర వృత్తులు చేసే వారు సైతం సంఘంలో సభ్యత్వం తీసుకున్నారు. ఇలా సభ్యులందరి పేర్లను డ్రాలో వేయడంతో వారికి డ్రాలో వచ్చిన గొర్రెలను ఇతరుల వద్ద పెంచుతుండడంతో ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడంలేదు. ఇలా అక్రమాలకు పాల్పడ్డ లబ్ధిదారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించే అధికారులను చూసుకునేందుకు డబ్బులు సైతం వసూలు చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు వినికిడి. గొర్రెల యూనిట్లను తెప్పించేందుకు తమ ఎమ్మెల్యే చేస్తున్న కృషిని దుర్వినియోగం చేస్తున్నారని గ్రామంలోని అధికార పార్టీ కార్యకర్తల నుంచే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి గొర్రెల మాయంపై విచారణ జరిపి పథకం లక్ష్యం నెరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

లబ్ధిదారుల వద్దనే గొర్రెలు ఉండాలి :
- నాళ్లం అశోక్, పశువైద్యాధికారి, కేసముద్రం



జిల్లా స్థాయి అధికారులతో కలిసి గొర్రెల పెంపకం పథకంపై క్షేత్రస్థాయి విచారణను అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నాం. లబ్ధిదారుల వద్దనే తప్పనిసరిగా గొర్రెలు ఉండాలి. పెంపకానికి ఇతరులకు ఇవ్వరాదు. ఒకవేళ విక్రయించారని తేలితే సదరు సొసైటీని బ్లాక్‌లిస్ట్‌లో పెడుతాం.

జిల్లా ఆస్పత్రిలో మెరుగైన సేవలు

త్వరలో రూ.17లక్షలతో లిఫ్ట్ ఏర్పాటు..
కలెక్టర్ ప్రీతిమీనా
వార్డులన్నీ కలియతిరిగిన ప్రీతిమీనా
పరిసరాల పరిశీలన

మహబూబాబాద్‌టౌన్ : జిల్లా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సేవలందించేదుకు కృషి చేస్తున్నామని కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. స్థానిక జిల్లా ఆస్పత్రిని మంగళవారం ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందుతున్న వైద్యాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని వార్డుల్లో కలెక్టర్ కలియ తిరిగారు. పరిసరాలను పరిశీలించారు. వైద్యం ఎలా అందుతోందని రోగులు, గర్భిణులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడారు. సర్కార్ దవాఖానలో మెరుగైన వైద్యచికిత్సలు అందించడంతో ఔట్ పేషెంట్లు సుమారు వెయ్యి మంది వరకు వస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ కిట్ ప్రవేశ పెట్టడంతో పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణుల సంఖ్య పెరిగిందని చెప్పారు. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లు కూర్చోవడానికి 400 కుర్చీలు ఏర్పాట ు చేశామని, అవి కూడ సరిపోకపోవడంతో మరికొన్నింటిని ఏర్పాటు చేయాలని ఆస్పత్రి కోఆర్డినేటర్ భీంసాగర్‌ను ఆదేశించారు. రోగులకు సరిపడ ఇన్‌ఫ్రాస్టక్చర్, బెంచీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రోగుల తాకిడి అధికంగా ఉన్నందున ఆటోమేటిక్ పంచింక్‌టోకెన్ మిషన్ ఏర్పాటు చేసి తీసుకున్న నెంబర్ ప్రదర్శించే విధంగా సమకూర్చనున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా గర్భిణులు, రోగులు కూర్చోని వారి నెంబర్ వచ్చాక వైద్యపరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు. ఐసీయూ, మోడ్రన్ లేబర్ రూంలు ఏర్పాటు చేశామని, త్వరలోనే రూ.17లక్షలతో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో 90 శాతం ప్రజలు నివసిస్తున్నారని వారందరికీ మెరుగైన వైద్య సేవలందించడమే తమ లక్ష్యమన్నారు.



జిల్లా ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రీతిమీనా

'సెప్టెంబర్ 15 నాటికి హరితహారం లక్ష్యం చేరుకోవాలి'

మహబూబాబాద్ అగ్రికల్చర్ : హరితహారంలో విరివిగా మొక్కలు నాటి ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను వచ్చే నెల 15నాటికి సాధించాలని రాష్ట్ర అటవీశాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ రంజిత్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి మంగళవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో హరితహారంలో ప్రగతి, నాటిన మొక్కలపై జియోట్యాగింగ్ సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల ద్వారా త్వరితగతిన సమీక్షలు నిర్వహించి లక్ష్యం సాధించడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే హరితదళాలను ఏర్పా టు చేయాలని హరిత సంరక్షణ కమిటీ హరిత దళాల ద్వారా నాటిన ప్రతీ మొక్కనుబతికేలా చూడాలన్నారు. ఆర్అండ్‌బీ రోడ్ల భవనాల శాఖ ద్వారా 3507 కిలోమీటర్ల ప్లాంటెషన్ చేయాల్సి ఉండగా 765 కిలో మీటర్ల మాత్రమే నాటారని ప్రగతి నిరాశజనకంగా ఇరిగేషన్, ఎక్సైజ్ శాఖ, వ్యవసాయశాఖ ప్లాంటేషన్‌లు నెమ్మదిగా నడుస్తున్నాయని అన్నారు. మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. కలెక్టర్‌ప్రీతిమీనా మాట్లాడుతూ జిల్లాలో 115 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 49.92 లక్షల మొక్కలు నాటమని తెలిపారు. జిల్లాలో ఎక్సైజ్,డీఆర్‌డీవోప్రగతి చాల తక్కువగా ఉందని 10లక్షల ఎక్సైజ్ శాఖ లక్ష్యం కాగా 93 వేల మొక్కలు మాత్రమే నాటారని, డీఆర్‌డీఏ లక్ష్యం 78లక్షలు కాగా నేటికి25.30లక్షలు నాటారని చెప్పారు.దాదాపు 10లక్షల మొక్కలు జియోట్యాగింగ్ చేశానని చెప్పారు. కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి పీసీసీఎఫ్ పీకే. గోబ్రెయల్, మానుకోట నుంచి డీఎఫ్‌వో కిష్టగౌడ్, డీఆర్‌డీవో వైవి. గణేష్ పాల్గొన్నారు.

మట్టి గణపతినే పూజించాలి..

పర్యావరణాన్ని రక్షించాలి..
తోపుడు బండిపై మట్టి వినాయకుడి రూపంలో 'నేనుసైతం' సుభానీ
బండిని నెట్టుకుంటూ వెళ్తూ భార్య సలీమా వినూత్న ప్రచారం
మానుకోటలో ఆకట్టుకున్న ముస్లిం దంపతుల ప్రదర్శన

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి : కాలుష్యరహిత, పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలనే వాడాలని సందేశమిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్ష కార్యదర్శులు మహ్మద్ సుభానీ, సలీమా దంపతులు మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. సుభానీ పంచె ధరించి తల భాగంలో మట్టిగణపతి విగ్రహ రూపును తొడిగి శరీరంపై పచ్చిమట్టి రాసుకుని పూర్తిగా విగ్రహంలా తోపుడు బండిపై కూర్చోగా, ఆయన భార్య సలీమా ప్రధాన పురవీధుల గుండా ప్రదర్శనగా వెళ్తూ మట్టివిగ్రహాలనే వాడాలని ప్రచారం చేయడం ప్రతీ ఒక్కరిని ఆకర్షించింది. మట్టివిగ్రహాలనే పూజించండి, పర్యావరణాన్ని రక్షించండి అనే ప్లకార్డులను చేతబూని పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ దంపతులు ముస్లిం సామాజిక వర్గీయులైనప్పటికీ మతసామరస్యానికి ప్రతీకగా హిందు సంప్రదాయాన్ని గౌరవిస్తూనే పర్యావరణ స్పృహ కల్పించే ప్రయత్నం చేయడాన్ని ప్రతీ ఒక్కరు స్వాగతించారు.



మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించాలని కోరుతూ మానుకోటలో తోపుడు బండిపై మట్టివిగ్రహంలా సుభానీ, బండిని నెట్టుకుంటూ వెళ్తున్న భార్య సలీమా

జిల్లా కేంద్రమైనా ఏదీ..ప్రగతి జాడ..?!



అభివృద్ధికి నోచుకోని ఎన్టీఆర్ స్టేడియం


నిరుపయోగంగా ఉన్న ట్యాంక్

- 300 పడకల ఆస్పత్రి అప్‌గ్రేడ్ ఎన్నడూ....?
- తలాపున మున్నేరు... తాగేందుకు నీరు కరువు

మహబూబాబాద్ టౌన్ : జిల్లా ఆవిర్భవించి సరిగ్గా 10 నెలలు పూర్తవుతున్నా పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విధంగా మారింది. పట్టణం మేజర్‌గ్రామపంచాయతీగా ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉంది. పెద్దగా అభివృద్ధి జరిగిందేమీ లేదు.. ఒరిగిందేమీ లేదు. పట్టణం జిల్లాకేంద్రంగా ఆవిర్భవించడంతో అభివృద్ధి జరుగుతుందని స్థానిక ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. అభివృద్ధి వాగ్దానాలు ముందుకు సాగకపోవడంతో ప్రజలు నిట్టూరుస్తున్నారు. తలాపున మున్నేరు వాగు ఉన్నా ప్రతి ఏటా వేసవిలో పట్టణ ప్రజలు దాహార్తి కోసం అల్లాడుతున్నారు. ఎస్సారెస్పీ, పాఖాల జలాలపై ఆధారపడుతున్నారు. పూర్వ ప్రాంతీయ ఆస్పత్రే జిల్లా వైద్యశాలగా పేరుమార్చుకొంది తప్పా 100 పడకలకు అదనంగా ఒరిగిందేమి లేదు. ఉన్నత విద్యాలయాల స్థాపనలో కూడ వెనుకంజలో ఉన్నామని విద్యావంతులు వాపోతున్నారు. ఎంతో మంది రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన క్రీడల పుట్టినిల్లు మానుకోటలో ఎన్టీఆర్ స్మారక మినీ స్టేడియం చెప్పుకోవడానికే తప్ప పెద్దగా ఉపయోగంలేదని క్రీడాకారులే ధైన్యస్థితిని ఎండగడుతున్నారు. ఉత్తర, దక్షిణ దృవాలను కల్పుతున్న మహబూబాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నిత్యం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర రాజధానులకే కాదు, దేశరాజధానికి వెళ్లెందుకు రైళ్లను కూడ ఆపడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తలాపున మున్నేరు.. అయినా కన్నీరే

జిల్లా కేంద్ర ప్రజలకు అనేక ఏళ్ల నుంచి తాగునీటి కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఎండకాలం సమీపిస్తుందంటే పట్టణ ప్రజల గుండెల్లో రైల్లు పరిగేడుతాయి. ప్రతి వేసవిలో నీటి కోసం పడరాని పాట్లుపడుతున్నారు. మహబూబాబాద్ పట్టణ శివారులో ఉన్న మున్నేరు వాగు నుంచి కుళాయిల ద్వారా నీటి సరఫరా అవుతోంది. అది కూడ సగం పట్టణానికి మాత్రమే అందుతోంది. శివారు కాలనీలో బావుల ద్వారా నీటి సరఫరా చేస్తారు. వేసవిలో మున్నేరులో రాళ్ల తేలడంతో పాటు, భూగర్భజలాలు అడుగంటిపోయి బావుల్లో నీరుఅడుగంటడంతో ప్రజల కష్టాలు మొదలవుతాయి. తలాపున మున్నేరు ఉన్న ఎస్సారేస్పీ, పాఖాల జలాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి తప్పడం లేదు. శివారు కాలనీలకు మాత్రం వాటర్ ట్యాంకులను పంపిస్తే అవి దేనికి సరిపోవు. దీంతో దూర ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ బావులను ఆశ్రయించాల్సి వస్తోంది. ఎన్నికల సమయంలో పట్టణ దాహార్తి తీరుస్తామని ప్రతి ఒక్కరు ఢంకా మోగిస్తారు తప్ప అధికారంలోకి వచ్చాక ఊపిరిపోతుందన్న నీటి కష్టాలు తీర్చడానికి ముందుకురావడం లేదు. గతంలో 30వేల జనాభాకు సరిపడే విధంగా నిర్మించిన ఫిల్టర్‌బెడ్‌లే దర్శనమిస్తున్నాయి. కేవలం పాతమోటర్లను మార్చారే తప్ప కొత్తగా చేసింది ఏమి లేదు.

పడకేసిన పారిశుధ్యం..

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో 28 వార్డుల్లో లక్ష జనాభా నివసిస్తుంది. దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణంతో పాటు 60 శివారు కాలనీలు ఉన్నాయి. జిల్లా కేంద్రం కావడంతో వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులతో పాటు పిల్లల చదువుల కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివాసముండే వారి సంఖ్యకూడ పేరుగుతోంది. మున్సిపాలిటీలో 116 మంది మాత్రమే పారిశుధ్య సిబ్బంది ఉండడంతో జిల్లా కేంద్రం మొత్తం చేయాల్సి వస్తుంది. రోజురోజుకు విస్తరిస్తు పట్టణం, కాలనీల్లో పారిశుధ్యం పడకేస్తోంది. ఎక్కడపడితే అక్కడ చెత్తచెదారంతో దుర్గంధం వెదజల్లుతోంది. అంతర్గత రోడ్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో గుంతల్లో నిలిచిన మురుగునీటిలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు రోగాల భారీన పడే ప్రమాదముంది. పారిశుధ్య కార్మికులను పెంచి పారిశుధ్య నివారణకు పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

300 పడకల ఆస్పత్రి అమలు ఎన్నడు?

మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రిని జిల్లా దవాఖనాగా పేరు మార్చారే తప్ప ఆ స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదు. ప్రతి జిల్లా కేంద్రంలో 300 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామన్న పాలకులు ఎన్నడు అమలు చేస్తారో తెలియడం లేదు. వంద పడకల ఆస్పత్రిగా ఉన్న మహబూబాబాద్‌లో నిత్యం 700 నుంచి 800 మంది ఓపీ రోగులకు సేవలందిస్తోంది. కొన్ని సందర్భాల్లో 150 నుంచి200 మంది ఇన్‌పెషెంట్లు ఉండటంతో ఒకొక్క బెడ్‌పై ఇద్దరిని ఉంచి సేవలందించాల్సిన దుస్థితి నెలకొంటుంది. ఉన్న ఆస్పత్రి ఆవరణలోనే ఎస్ఎన్‌సీయూ, ఐసీయూలను ఏర్పాటు చేయడంతో మరింత ఇరుకు గదుల మధ్యనే వైద్య సేవలందుతున్నాయి. 300 పడకల ఆస్పత్రిని మంజూరీ చేసి విశాలమైన ప్రదేశంలో నూతన భవనం నిర్మిస్తేనే ఈ ప్రాంత రోగులకు మెరుగైన వైద్యసేవలందుతాయి.

విద్యాలయాల ఏర్పాట్లో వెనుకంజే..

గిరిజన జిల్లాలో మొత్తం 8లక్షలకు చేరువలో జనాభా ఉండగా వారి విద్యా అవకాశాలకు మాత్రం ఆశించిన స్థాయిలో సర్కార్ విద్యాలయాలు స్థాపించలేదు. జిల్లా కేంద్రంలో కేవలం ఇంటర్, డిగ్రీ, పీజీలో ఆర్ట్స్ గ్రూప్‌లతోపాటు ఐటీఐ కళాశాల మాత్రమే అందుబాటులో ఉంది. బీఈడీ, డీఈడీ, ఫార్మసి, మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాట్లు చేయడంలో పాలకులు విఫలమయ్యారు. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించినప్పటికి ఉన్నత విద్య కళాశాలల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసిన దాఖలాలు కన్పించడం లేదు. ఇక మూడు లక్షల ఎస్టీ జనాభా ఉండి గిరిజన జిల్లా ప్రాబల్యం సంతరించుకున్న మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు మోక్షం లేకుండ పోయింది. తెలంగాణ రాష్ట్రానికి మంజూరైనా యూనివర్సిటీని భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే అవకశాలుఉన్నట్లు సమాచారం.

కానరాని స్టేడియాలు..

రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను అందించిన క్రీడల పుట్టినిల్లు మహబూబాబాద్ జిల్లా అయ్యాక, కొత్తగా ఒక్క స్టేడియం మంజూరీ ఊసే లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ టీడీపీ ప్రభుత్వ హయంలో డిగ్రీ కళాశాల పక్కనే అరకొర వసతులతో నిర్మించిన ఎన్టీఆర్ స్టేడియం నిరుపయోగంగా మారింది. ఎంతో మంది యువ క్రీడాకారులు స్టేడియం లేక క్రీడలకు దూరమవుతున్నారంటే అతిశయోక్తి కాదు. భవిష్యత్ క్రీడ లోకానికి ఇండోర్ స్టేడియంతో పాటు విశాలమైన స్థలంలో ఔట్ డోర్ స్టేడియాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన మహబూబాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

రైలు నుంచి జారి పడి మహిళ మృతి


సరిత(ఫైల్)

మహబూబాబాద్ క్రైం : సికింద్రాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి ఇమ్మడి సరిత (40) సోమవారం రాత్రి మృతి చెందింది. మంగళవారం కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లా కేంద్రానికి చెందిన గణేష్ టెక్స్‌టైల్ హోల్‌సేల్ క్లాత్‌మర్చంట్ వ్యాపారి ఇమ్మడి విజయ్‌కుమార్ తన భార్య సరితకు అనారోగ్యంగా ఉండడంతో సోమవారం వరంగల్‌లో చికిత్స కోసం వెళ్లారు. తిరిగి వరంగల్‌లో శాతవాహన రైలు ఎక్కారు. చింతల్‌పల్లి రైల్వేస్టేషన్ సమీపంలోకి రైలు రాగానే సరిత బాత్‌రూంకు వెళ్లి వాష్‌బేషన్ దగ్గరకు వెళ్లే క్రమంలో కళ్లు తిరిగి ప్రమాదవశాత్తు డోరునుంచి కిందపడిపోయింది. గమనించిన విజయకుమార్ చైన్‌లాగే ప్రయత్నం చేయగా ఆబోగీలో చైన్ పనిచేయకపోవడంతో నెక్కొండ రైల్వేస్టేషన్‌లో దిగి మహబూబాబాద్‌కు చెందిన ఓవార్డుకౌన్సిలర్, స్థానికుల సహాయంతో ఘటన స్థలంలో రాత్రంతా వెతికారు. మంగళవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో చెట్లల్లో సరిత మృతదేహం లభ్యమయింది. వరంగల్ ఎంజీఏంలో పోస్టుమార్టం నిర్వహించి మహబూబాబాద్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

రైళ్లోంచి దూకిన మహిళకు గాయాలు

డోర్నకల్ : డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో కొత్తగూడెం నుంచి కాజీపేటకు వెళ్తున్న ప్యాసింజర్ రైలు నుంచి మహిళ దూకడంతో ఆమెకి తీవ్రగాయాలయ్యాయి. మహబూబాబాద్ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన అరుణ కొత్తగూడెం వెళ్లేందుకు డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఈక్రమంలో కొత్తగూడెం నుంచి కాజీపేటకు వెళ్లే ప్యాసింజర్ కొత్తగూడెంనకు వెళ్తుందని ఎక్కింది. రైళ్లో ఉన్న ప్రయాణికులు ఇది కొత్తగూడెంకు వెళ్లదని చెప్పడంతో రైల్లోంచి దూకింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలైయ్యాయి. పాయింట్స్‌మెన్ గనిపాక స్వామి ప్రథమ చికిత్స నిర్వహించి కొత్తగూడెంకు వెళ్లే ప్యాసింజర్‌లో పంపించారు.

పెద్దమ్మతల్లి ఆలయానికి రూ.72 వేల విరాళం


పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేస్తున్న వాణి

కారేపల్లి: ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలో వున్న పెద్దమ్మతల్లి ఆలయానికి మహబూబాబాద్ జిల్లా డోర్నకర్ మండలం ఉయ్యాలవాడకు చెందిన ఎన్‌ఆర్‌ఐ వాణి దంపతులు రూ.72 వేల రూపాయలను విరాళంగా అందచేశారు. మంగళవారం ఆమె ఆలయానికి వచ్చి అమ్మవారికి అమెరికా డాలర్లతో కూడిన దండలను అమ్మవారి మెడలో అలంకరించారు. శ్రీకవిత ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివిన వాణి ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ మండెపుడి రాణి, ఆలయకమిటీ అధ్యకుడు మండెపుడి శ్రీనివాస్‌రావు, ఆలయపూజారి ఈశ్వరశాస్త్రీ, ముక్క వెంకటేశ్వర్లు, తురుకరాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం, హత్యయత్నం కేసులో ఒకరికి జైలు

మహబూబాబాద్ క్రైం : దొంగతనం, హత్యయత్నం కేసులో ఒకరికి ఏడేళ్ల జైలుశిక్షా, రూ. వెయ్యి జరిమానా విధించినట్లు జిల్లా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డేగల సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. కొడకండ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన వేముల రాంబాబు తరచు దొంగతనాలకు పాల్పడుతుండేవాడు. 2011లో అదేగ్రామానికి చెందిన వల్లపు రాములమ్మ తన పొలానికి నీరు పెట్టెందుకు వెళ్లగా బావి వద్ద ఆమెను రాడ్డుతో తలపై కొట్టి మెడలోని తులంపావు బంగారు గొలుసును అపహరించుకుపోయాడు. ఈ విషయంపై కొడకండ్ల పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయింది. కేసు విచారణ అనంతరం అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఎల్.శ్రీనివాస్‌నాయక్ తీర్పు వెలువడించారు.

మహిళను దూషించిన ఘటనలో ఒకరి అరెస్టు

దంతాలపల్లి: మహిళా పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి దూషించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ తనపట్ల వెంకన్న అనే వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తిసు దూషిస్తున్నాడని ఫిర్యాదు చేయడంతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మహిళలపై అనచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

అధ్వానంగా కొమరంభీం రహదారి

గూడూరు: చంద్రుగూడెం వీధిలోని కొమరంభీం నగరంలో రహదారులు అధ్వానంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే ఉన్నా కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


కొమరంభీం నగరంలో అధ్వానంగా మారిన రహదారి

గిరిజన యూనివర్సిటీని తరలిస్తే సహించేది లేదు

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వంశీకుమార్


రాస్తారోకో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు

మహబూబాబాద్ టౌన్: మానుకోటలో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించేది లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పల వంశీకుమార్ హెచ్చరించారు. గిరిజన యూనివర్శిటీ తరలింపును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి చందూలాల్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు తీసుకరాగా పోలీసులు దిష్టిబొమ్మతో పాటు యూత్ కాంగ్రెస్ బ్యానర్లు పట్టుకెళ్లారు. ఈ సందర్భంగా వంశీకుమార్ మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా నివసిస్తున్న మహబూబాబాద్ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయకుండా వారి సొంత ప్రాంతం ములుగుకు తరలించేందుకు మంత్రి చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ ప్రయత్నిస్తున్నారని దీన్ని వ్యతిరేకించాలన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మానుకోటలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెపాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. ఇపటికైనా ఎంపీ, ఎమ్మెల్యేలు అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావడి జనార్ధన్, తిప్పర్తి శ్రీధర్, పెండ్యాల శ్రీను, పులికిరణ్, సందీప్‌రెడ్డి, రియాజ్, బీరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

24న బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంపీ శవయాత్ర..

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోనే గిరిజన యూనిర్సిటీని ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ డిమాండ్ చేశారు. యూనిర్శిటీని కోరుతూ ఈ నెల 24న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ శవయాత్రను విజయవంతం చేయాలన్నారు. కేంద్రం గిరిజనుల విద్యాభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అత్యధిక గిరిజన ప్రాంతమైన మానుకోట జిల్లాలోనే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన యూనివర్సిటీ తరలింపు ప్రయత్నాన్ని విరమించుకోకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

చెరువులో దొంగలు పడ్డారు

● అక్రమంగా మట్టి తవ్వకాలు ● పట్టించుకోని అధికారులు

కేసముద్రం : విలేజి కేసముద్రం ఊరచెరువులో దొంగలు పడ్డారు. కొందరు అక్రమంగా మట్టిని తవ్వుతూ తరలిస్తున్నారు. ఊరచెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా వందల కొద్ది ట్రాక్టర్ల మట్టిని తోడేస్తున్నారు. గ్రామాభివృద్ధి మాటున తవ్వకాలు చేస్తూ బ్లాక్ దందా నిర్వహిస్తున్నారు. ఇదే ఎక్స్‌కవేటర్ యంత్రం యజమాని ఇటీవలె ఉప్పరపల్లి చెరువులోకూడా వందల కొద్ది ట్రాక్టర్‌ల మట్టిని తవ్వకుని విక్రయించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ యోగీశ్వర్‌రావును వివరణ కోరగా చెరువులో మట్టి తవ్వాలంటే రెవెన్యూ, ఐబీ శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎవరైనా అక్రమంగా తవ్వితే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.


విలేజ కేసముద్రం చెరువులో ఎక్స్‌కవేటర్‌తో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు అలసత్వం వీడాలి

❖ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి ❖ హెచ్ఎంల సమావేశంలో కలెక్టర్ ప్రీతిమీనా



హెచ్ఎంల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రీతిమీనా, హాజరైన ప్రధానోపాధ్యాయులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులు అలసత్వాన్ని వీడి చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల గైర్హాజరు శాతం ఎక్కువగా ఉంటుందని క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత క్లాస్ టీచర్‌లదేనన్నారు. ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ మంచి ప్రవర్తన, సహనం, క్రమశిక్షణ పాటించాలన్నారు. వసతి గృహంలో బాలికలకు మహిళా, బాలుర హాస్టళ్లలో పురుష వార్డెన్‌లు ఉండేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. ప్రతీ పాఠశాలలో బాలురు, బాలికలకు వేర్వేరు టాయ్‌లెట్స్ ఉండేలా చూడాలని లేని పాఠశాలలకు స్వచ్ఛభారత్, ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో మెను ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని, ఫుడ్ ఫాయిజన్ ఫిర్యాదులు వస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని పాఠశాలలకు 162 వంటగదులను మంజూరు చేశామన్నారు. ఆకస్మికంగా పాఠశాలలను సందర్శిస్తామని, సక్రమంగా నిర్వాహణ లేని పక్షంలో హెచ్‌ఎంలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కొన్ని పాఠశాల భవనాల నిర్మాణాలు పూరైనా వాటిని ఉపయోగించుకోకుండా ప్రారంభం చేయకుండా వేచి చూడడం సరికాదన్నారు. వెంటనే కొత్తభవనాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో నాగేశ్వర్‌రావు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి


మరిపెడలో నిర్వహించిన ర్యాలీలో హెల్మెట్‌తో సీఐ శ్రీనివాస్

మరిపెడ : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో హెల్మెట్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 50 మంది యువకులతో మహబూబాబాద్ వరకు ద్విచక్రవాహనాలతో ర్యాలీగా వెళ్లామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నివారించేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్సై నరేష్, యువకులు సుమంత్‌రెడ్డి, కళ్యాణ్, శివ, నరేష్, రమేష్, లింగస్వామి, నవీన్, కుమార్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెద్దముప్పారంలో మలేరియా బృందం సభ్యుల సర్వే

దంతాలపల్లి :మండలంలోని పెద్దముప్పారంలో మంగళవారం జోనల్ మలేరియ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా బోధకాళ్ల వ్యాప్తిపై (ఎంమాలజి)సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ రెహమాన్ మాట్లాడుతూ గత సంవత్సరం పెద్దముప్పారంలో మూడు దోమ కాటుతో బోధకాళ్ల కేసులు నమోదైయ్యాయన్నారు. ఇళ్లల్లో నిల్వఉండే, వాటర్‌ట్యాంకుల్లో నీళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో బృందం సభ్యులు విజయ్‌కుమార్, యాకయ్య, శ్రీను పాల్గొన్నారు.

'పాఠశాల ఎదుట బురదను తొలగించాలి'

దంతాలపల్లి : మండలంలోని రేపోణి ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న బురదను తొలగించాలని విద్యార్థినులు మొక్కలు పట్టుకోని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చినుకు పడితే పాఠశాల ఆవరణ ఎదుట రోడ్డు బురదమయం అవుతోందని సంబంధిత అధికారులు స్పందించిని రోడ్డుపై మొరం పోయాలని వారు కోరారు. కార్యక్రమంలో సునిత, మంజుల, విద్య తదితరులు పాల్గొన్నారు.

' భూసర్వేను వేగవంతం చేయాలి'

దంతాలపల్లి : భూసర్వేను వేగవంతం చేయాలని తహసీల్దార్ పి.సురేష్‌బాబు సిబ్బందిని కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్‌వో, వీఆర్‌ఏలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మండలంలోని ఆగపేట, కుమ్మరికుంట్ల, బొడ్లాడ గ్రామాల్లో సర్వే పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, ఆర్ఐ.వేణుగోపాల్, వీఆర్‌వోలు లావణ్య, రమేష్, అశోక్, రాంచంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

'2019లో కాంగ్రెస్‌దే గెలుపు'

దంతాలపల్లి : రానున్న 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపని ఆపార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు భట్టునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం చూసి కొందరు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమపార్టీ అభ్యర్థి రాంచంద్రునాయక్ అధిక మెజారిటీతో గెలుస్తారన్నారు. కార్యక్రమంలో శంకర్, వాసు, గురువారెడ్డి, వెంకన్న, శ్రీను, రెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 24న వికలాంగుల బస్‌మేళా

గూడూరు: ఈనెల 24న వికలాంగుల బస్‌మేళా ఏర్పాటు చేసినట్లు వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్ష, కార్యదర్శులు మోటపోతుల వెంకటేశ్వర్లు, రుద్ర తిరుపతి తెలిపారు. బ్రాహ్మణపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్, రెండు ఫోటోలతో అంగడి స్థలంలో ఏర్పాటు చేసిన సదరన్ క్యాంప్‌కు హాజరు కావాలన్నారు.

'జాగృతిని బలోపేతం చేయాలి'

నర్సింహులపేట : గ్రామస్థాయిలో తెలంగాణ జాగృతిని బలోపేతం చేయాలని జాగృతి జిల్లా కన్వీనర్ గునిగంటి కమలాకర్ అన్నారు. మంగళవారం కొమ్ములవంచ గ్రామంలో జాగృతి మండల నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాగృతి బలోపేతానికి సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ శారద, సుకన్య, రామన్న. రవీందర్ పాల్గొన్నారు.

వెంటనే నగదు చెల్లించాలి

వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతుల ధర్నా


మార్కెట్ గేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఉడాయించిన వ్యాపారి పాయిరాల ప్రభాకర్ చెల్లించాల్సిన నగదును వెంటనే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు మార్కెట్ గేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కొంతమంది రైతులకు నగదు చెల్లించగా ఇంకా 20 మందికిపైగా రైతులకు రూ.8లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. దీంతో సదరు రైతులు మార్కెట్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో రైతుకు రూ.30వేల నుంచి రూ.1లక్ష వరకు రావాల్సి ఉన్నట్లు వారు చెప్పారు. వీరికి మద్దతుగా అఖిలపక్షం నాయకులు నిలిచారు. బాధిత రైతులకు వెంటనే నగదు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలోనే డబ్బులను సమకూర్చి రైతులకు చెల్లిస్తామని మార్కెట్ పాలకమండలి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు గుగులోత్ దస్రూనాయక్, ఎలగలబోయిన వెంకన్న, తోట భిక్షపతి, శివారపు శ్రీధర్, కంచె వెంకన్న, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
మహబూబాబాద్
4
మహబూబాబాద్ । బుధవారం 23 ఆగస్టు 2017
మహబూబాబాద్ । గూడూరు । కేసముద్రం । నెల్లికుదురు

అధ్వానంగా కొమరంభీం రహదారి

గూడూరు: చంద్రుగూడెం వీధిలోని కొమరంభీం నగరంలో రహదారులు అధ్వానంగా మారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే ఉన్నా కష్టాలు మాత్రం తప్పడం లేదు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.


కొమరంభీం నగరంలో అధ్వానంగా మారిన రహదారి

గిరిజన యూనివర్సిటీని తరలిస్తే సహించేది లేదు

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వంశీకుమార్


రాస్తారోకో నిర్వహిస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు

మహబూబాబాద్ టౌన్: మానుకోటలో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తే సహించేది లేదని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పల వంశీకుమార్ హెచ్చరించారు. గిరిజన యూనివర్శిటీ తరలింపును నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి చందూలాల్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు తీసుకరాగా పోలీసులు దిష్టిబొమ్మతో పాటు యూత్ కాంగ్రెస్ బ్యానర్లు పట్టుకెళ్లారు. ఈ సందర్భంగా వంశీకుమార్ మాట్లాడుతూ అత్యధిక గిరిజన జనాభా నివసిస్తున్న మహబూబాబాద్ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయకుండా వారి సొంత ప్రాంతం ములుగుకు తరలించేందుకు మంత్రి చందులాల్, ఎంపీ సీతారాంనాయక్ ప్రయత్నిస్తున్నారని దీన్ని వ్యతిరేకించాలన్నారు. యూనివర్సిటీ ఏర్పాటుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణలో టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చాక మానుకోటలో చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు చెపాల్సిన అవసరం పాలకులపై ఉందన్నారు. ఇపటికైనా ఎంపీ, ఎమ్మెల్యేలు అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కావడి జనార్ధన్, తిప్పర్తి శ్రీధర్, పెండ్యాల శ్రీను, పులికిరణ్, సందీప్‌రెడ్డి, రియాజ్, బీరయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

24న బీజేవైఎం ఆధ్వర్యంలో ఎంపీ శవయాత్ర..

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోనే గిరిజన యూనిర్సిటీని ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ డిమాండ్ చేశారు. యూనిర్శిటీని కోరుతూ ఈ నెల 24న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ శవయాత్రను విజయవంతం చేయాలన్నారు. కేంద్రం గిరిజనుల విద్యాభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేస్తున్నా స్థానిక ప్రజాప్రతినిధులు వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అత్యధిక గిరిజన ప్రాంతమైన మానుకోట జిల్లాలోనే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైన యూనివర్సిటీ తరలింపు ప్రయత్నాన్ని విరమించుకోకపోతే బీజేవైఎం ఆధ్వర్యంలో దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

చెరువులో దొంగలు పడ్డారు

● అక్రమంగా మట్టి తవ్వకాలు ● పట్టించుకోని అధికారులు

కేసముద్రం : విలేజి కేసముద్రం ఊరచెరువులో దొంగలు పడ్డారు. కొందరు అక్రమంగా మట్టిని తవ్వుతూ తరలిస్తున్నారు. ఊరచెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా వందల కొద్ది ట్రాక్టర్ల మట్టిని తోడేస్తున్నారు. గ్రామాభివృద్ధి మాటున తవ్వకాలు చేస్తూ బ్లాక్ దందా నిర్వహిస్తున్నారు. ఇదే ఎక్స్‌కవేటర్ యంత్రం యజమాని ఇటీవలె ఉప్పరపల్లి చెరువులోకూడా వందల కొద్ది ట్రాక్టర్‌ల మట్టిని తవ్వకుని విక్రయించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ యోగీశ్వర్‌రావును వివరణ కోరగా చెరువులో మట్టి తవ్వాలంటే రెవెన్యూ, ఐబీ శాఖల నుంచి అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎవరైనా అక్రమంగా తవ్వితే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.


విలేజి కేసముద్రం చెరువులో ఎక్స్‌కవేటర్‌తో అక్రమంగా మట్టి తవ్వి తరలిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు అలసత్వం వీడాలి

❖ చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలి ❖ హెచ్‌ఎంల సమావేశంలో కలెక్టర్ ప్రీతీమీనా



హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రీతిమీనా, హాజరైన ప్రధానోపాధ్యాయులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులు అలసత్వాన్ని వీడి చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల గైర్హాజరు శాతం ఎక్కువగా ఉంటుందని క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాల్సిన బాధ్యత సంబంధిత క్లాస్ టీచర్‌లదేనన్నారు. ఉపాధ్యాయులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు సమయపాలన పాటిస్తూ మంచి ప్రవర్తన, సహనం, క్రమశిక్షణ పాటించాలన్నారు. వసతి గృహంలో బాలికలకు మహిళా, బాలుర హాస్టళ్లలో పురుష వార్డెన్‌లు ఉండేలా చూడాలని డీఈవోను ఆదేశించారు. ప్రతీ పాఠశాలలో బాలురు, బాలికలకు వేర్వేరు టాయ్‌లెట్స్ ఉండేలా చూడాలని లేని పాఠశాలలకు స్వచ్ఛభారత్, ఈజీఎస్ ద్వారా మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో మెను ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని, ఫుడ్ పాయిజన్ ఫిర్యాదులు వస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని పాఠశాలలకు 162 వంటగదులను మంజూరు చేశామన్నారు. ఆకస్మికంగా పాఠశాలలను సందర్శిస్తామని, సక్రమంగా నిర్వాహణ లేని పక్షంలో హెచ్‌ఎంలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కొన్ని పాఠశాల భవనాల నిర్మాణాలు పూరైనా వాటిని ఉపయోగించుకోకుండా ప్రారంభం చేయకుండా వేచి చూడడం సరికాదన్నారు. వెంటనే కొత్తభవనాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డీఈవో నాగేశ్వర్‌రావు, ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా నాగన్న



కేసముద్రం : విశ్వబ్రాహ్మణ సంఘం కేసముద్రం మండల కమిటీ అధ్యక్షుడిగా విలేజి కేసముద్రానికి చెందిన కర్ణకంటి నాగన్నను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి ప్రకటించారు. కేసముద్రంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిట్టమళ్ల రఘు, కోశాధికారి బొల్లోజు రాంమోహనాచారిని ఎన్నుకున్నారు. వెలిశాల బ్రహ్మాచారి, వలబోజు సోమయ్య, నరేంద్రారి, గడ్డోజు నర్సింహాచారి, బెజ్జంకి బ్రహ్మాచారి, పిన్నోజు చంద్రమౌళి పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ కార్యదర్శిగా పృథ్వీరాజ్



మహబూబాబాద్ రూరల్ : మానుకోట పట్టణానికి చెందిన జక్కుల పృధ్వీరాజ్‌ను బీజేపీ పట్టణ కార్యదర్శిగా నియమించినట్లు పట్టణాధ్యక్షుడు మోసంగి మురళీ మంగళవారం తెలిపారు. పృధ్వీరాజ్ విద్యార్థి దశ నుంచి ఏబీవీపీలో చురుకైన పాత్ర పోషించాడని, ఉమ్మడి వరంగల్ బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అనుభవం ఉంది.

'రెవెన్యూను వ్యవసాయ శాఖలో విలీనం చేయడం తగదు'

గూడూరు: రెవెన్యూ శాఖలోని వీఆర్‌వో, వీఆర్‌ఏలను వ్యవసాయ శాఖలో విలీనం చేయాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నామాని సదానందం ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంతో వీఆర్‌వోలు, వీఆర్‌ఏల పాత్ర కీలకమన్నారు. అలాంటి వారిని రెవెన్యూ శాఖనుంచి వేరు చేయడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగుల నూతన కార్యవర్గం

గూడూరు : తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుడికాల వెంకటయ్య, ఉపాధ్యక్షుడిగా మోహినొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా ఎదరబోయిన ముత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, సాంబలక్ష్మి, గౌరవ అధ్యక్షులుగా మైదం కుమారస్వామి, రామాచారి, సత్యనారాయణ, కార్యదర్శులుగా భద్రయ్య, ఎల్లమ్మ, వీరన్న, రషీద్‌లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ విద్యార్థులకు పోటీలు

గూడూరు : గూడూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జోనల్ మీట్‌లో భాగంగా ఈ నెల 30న గూడూరు ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంఈవో చీర భిక్షపతి తెలిపారు. విద్యార్థులు ఈనెల 30న సకాలంలో హాజరు కావాలని ఆయన తెలిపారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

నెల్లికుదురు: మొక్కలతోనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని మహబూబాబాద్ మున్సిపల్ జీవ వైవిధ్యకమిటీ సభ్యుడు దైద వెంకన్న తెలిపారు. నెల్లికుదురు మండలం వావిలాల, మంగ్యా తండాలో జీవ వైవిధ్యకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 300 మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు అవసరం ఉన్న వారు ఫోన్‌చేస్తే వెంటనే అందజేస్తామన్నారు. గ్రామస్థులు, రైతులు మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈర్ల సారయ్య, వాంకుడోతు సంతోష్, కొమురమ్మ, ఐలమ్మ, అనిత, అరుణ, లక్ష్మీ, రాధిక, శాంతి, బాలు, రమేష్, తిరుపతి, లోక్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాలలో వైద్యశిబిరాలు నిర్వహించాలి'

నెల్లికుదురు: వర్షాకాలంలో ప్రజలు రోగాల భారిన పడకుండా గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని పీవైఎల్ జిల్లా నాయకుడు ఇరుగు అనిల్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే వైద్యసిబ్బందిని నియమించి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ఖాసీం, యుగేందర్, నవీన్, పరుశరాం, పాష పాల్గొన్నారు.

ఈనెల 24న వికలాంగుల బస్‌మేళా

గూడూరు: ఈనెల 24న వికలాంగుల బస్‌మేళా ఏర్పాటు చేసినట్లు వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్ష, కార్యదర్శులు మోటపోతుల వెంకటేశ్వర్లు, రుద్ర తిరుపతి తెలిపారు. బ్రాహ్మణపల్లిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సదరం సర్టిఫికెట్, రెండు ఫోటోలతో అంగడి స్థలంలో ఏర్పాటు చేసిన సదరన్ క్యాంప్‌కు హాజరు కావాలన్నారు.

వెంటనే నగదు చెల్లించాలి

వ్యవసాయ మార్కెట్ ఎదుట రైతుల ధర్నా


మార్కెట్ గేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో ఉడాయించిన వ్యాపారి పాయిరాల ప్రభాకర్ చెల్లించాల్సిన నగదును వెంటనే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బాధిత రైతులు మార్కెట్ గేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కొంతమంది రైతులకు నగదు చెల్లించగా ఇంకా 20 మందికిపైగా రైతులకు రూ.8లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. దీంతో సదరు రైతులు మార్కెట్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కో రైతుకు రూ.30వేల నుంచి రూ.1లక్ష వరకు రావాల్సి ఉన్నట్లు వారు చెప్పారు. వీరికి మద్దతుగా అఖిలపక్షం నాయకులు నిలిచారు. బాధిత రైతులకు వెంటనే నగదు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. త్వరలోనే డబ్బులను సమకూర్చి రైతులకు చెల్లిస్తామని మార్కెట్ పాలకమండలి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు గుగులోత్ దస్రూనాయక్, ఎలగలబోయిన వెంకన్న, తోట భిక్షపతి, శివారపు శ్రీధర్, కంచె వెంకన్న, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

తొర్రూరు

5

మహబూబాబాద్‌। బుధవారం 23 ఆగస్టు 2017

తొర్రూరు । నర్సింహులపేట । దంతాలపల్లి । పెద్ద వంగర । మరిపెడ । చిన్నగూడూరు ।

మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలి

తొర్రూరు: వాతావరణ కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కంఠాయపాలెం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం జయప్రద కోరారు.

మంగళవారం పాఠశాలలో విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారిపై అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులతో మట్టి విగ్రహాలను తయారు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతో పాటు పర్యావరణాన్ని పరిక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొలుపుల శ్రీనివాస్, పవన్, తిరుమలేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరంకుశ పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విశ్వేశ్వరరావు



సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరావు

మరిపెడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశ పాలన కొనసాగిస్తున్నాయని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు తమ్మెర విశ్వేశ్వరరావు అన్నారు. మంగళవారం మరిపెడ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ధరలు తగ్గిస్తామని, విదేశాల్లో ఉన్న నల్లడబ్బు స్వదేశానికి తీసుక వస్తానని, ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తానని ప్రగల్భాలు పలికిన మోదీ అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్లు గడిచిన ఏ ఒక్క వాగ్ధానం అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల సాగు భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం, ప్రతీ ఎకరాకు సాగు నీరు కల్పిస్తానన్న హామీలు నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి పోగుల శ్రీనివాసగౌడ్, అబ్దుల్‌రషీద్, పోలేపాక వెంకన్న, కమలాకర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం

- పొంచి ఉన్న రోగాల ముప్పు
- పట్టించుకోని అధికారులు

తొర్రూరు: పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురుగునీరు పెరుకుపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ప్లాస్టిక్ పదార్థాలు, చెత్తా, చెదారం పడేయడంతో వీధులన్ని దుర్గంధభరితంగా మారాయి. వర్షకాల ప్రారంభంలోనే ప్రతీ సంవత్సరం ప్రభుత్వం నుంచి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ప్రతి గ్రామపంచాయతీకి పారిశుధ్య చర్యలు చేపట్టడం కోసం రూ.10 వేలకు పైగా నిధులు మంజూరవుతాయి. ప్రస్తుత సంవత్సరం అవి నేటికి నిధులు విడుదల కాకపోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గాలు, అధికారులు పట్టించుకోవడం లేదు.

అమ్మాపురంలోని జంగాల బజారులో పూర్తి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. అనేకచోట్ల అంతర్గత రహదారులు సరిగా లేకపోవడంతో వర్షపునీరు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. మడిపెల్లి గ్రామ శివారు సోమారపు కుంట తండాలో జనవాసాల మధ్య వర్షపునీరు నిలిచి కుంటల మారింది. ప్రతి శుక్రవారం గ్రామాల్లో డ్రైడేగా నిర్వహించాల్సి ఉన్నప్పటికి అమలు చేయడం లేదు. ప్రతివారం రోజులకు ఒక్కసారి గ్రామాల్లోని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంకులకు క్లోరినేషన్ నిర్వహించాల్సి ఉన్నప్పటికి నెలలు గడిచిన పట్టించుకోవడం లేదు. నిధుల లేమి సాకుతో అధికారులు పారిశుధ్య చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



సోమారపు కుంట తండాలో నిలిచిన వర్షపు నీరు



అమ్మాపురం జంగాల బజారులో అపరిశుభ్రత

మీజిల్స్, రూబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు: మీజిల్స్, రూబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని దుబ్బతండా, ఎస్టీహాస్టల్ వద్ద టీకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఉచితంగా టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు విస్తృత ప్రచారం కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో రామారావు, వైద్యులు సైదులు, విజయ్‌కుమార్, శ్రీకళ, సర్పంచ్ రాజేష్‌నాయక్, ఎంపీపీ సోమయ్య పాల్గొన్నారు. సిద్ధార్థ పాఠశాలలో మీజిల్స్ రూబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మిత్తినేని జయప్రకాశ్, ప్రిన్సిపాల్ రామారావు, పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ టీకాలు

నర్సింహులపేట: మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో మీజిల్స్, రూబెల్లా టీకాల కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. మంగళవారం కొమ్ములవంచలో ఏఎన్‌ఎం విజయ ఆధ్వర్యంలో చిన్నారులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌శారద. ఉపసర్పంచ్ రామన్న పాల్గొన్నారు.

వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీవో

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెంలో మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీవో గవర్రాజు పరిశీలించారు. కార్యక్రమంలోసర్పంచ్ వెంకన్న, కార్యదర్శి రామస్వామి పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

తొర్రూరు: వివిధ పార్టీలకు చెందిన నాయకులు మండలంలోని హరిపిరాల గ్రామ శివారు దుబ్బతండాలో మంగళవారం ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని కాంక్షించి పార్టీలో చేరే వారికి సముచితస్థానం కల్పిస్తామన్నారు. చేరిన వారిలో జాటోతు రాంకోటి, సుమన్, దేవా, బావ్‌సింగ్, లక్‌పతి, బిచ్చా, కిషన్, సంతోష్, శ్రీను, హచ్చు, వెంకన్న, నెహ్రూ, సాంబయ్య, సూర్య ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు సదస్సు

తొర్రూరు: పట్టణ కేంద్రంలో ఏసీసీ సిమెంట్ డీలర్ల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధరావత్‌రాజేష్‌నాయక్ మాట్లాడుతూ ఏసీసీ కంపెనీ వారు అవగాహన సమావేశాలు నిర్వహించడం మెలకువలు తెలిపే బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు, ఏసీసీ కంపెనీ మేనేజర్ ఏడుకొండలు, శశికిరణ్‌రెడ్డి, నరేష్, స్వామి, సూర్యలక్ష్మణ్ పాల్గొన్నారు.

నేటి సమావేశానికి తరలిరావాలి

తొర్రూరు: పట్టణ కేంద్రంలో వినాయక ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులకు బుధవారం అవగాహన సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై డి.రమణమూర్తి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యఅతిథిగా తొర్రూరు డీఎస్పీ రాజారత్నం పాల్గొని వినాయక మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలుపుతారన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఉత్సవ కమిటీ ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

భూములు కోల్పోయిన రైతుల ఆందోళన

ఎకరాకు రూ. 60 లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్



విలేకరులతో మాట్లాడుతున్న రైతులు

మరిపెడ: ఎస్సారెస్పీ కాల్వల్లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు ఎకరాకు రూ.60లక్షలు ఇవ్వాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మండలకేంద్రం సమీపంలో నేతావత్ తండా వద్ద డీబీఎం 60, 15ఎల్ కాల్వల్లో జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న నివాస స్థలాలు, వ్యవసాయ భూములు 10ఎకరాలు కోల్పోతున్నామన్నారు. కార్యక్రమంలో నేతావత్ రెడ్యా, రాంసింగ్, పరుశునాయక్, మురళి, మంగీలాల్, శ్రావణ్, రామోజీ, నాగేశ్వరరావు, వస్రు, హూన, బాబురావు, బిచ్యా, ధర్మా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎకరాకు రూ. 17 లక్షలు : ఆర్డీవో కృష్ణవేణి

ఎస్సారెస్పీ డీబీఎం 60, 15ఎల్ కాల్వల్లో భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ. 17లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని తొర్రూరు ఆర్డీవో కృష్ణవేణి తెలిపారు. తండాకు చెందిన 28 మంది రైతులతో తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. రైతులు ఎకరాకు రూ.60 లక్షలు ఇవ్వాలని పట్టుబట్టారు. దీంతో ఆమె జేసీతో మాట్లాడి ధర ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అమర్‌నాథ్, ఎమ్మార్వై లక్ష్మణ్ నాయక్, కుడితిమహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

జోనల్ స్థాయి క్రీడలకు 80 మంది ఎంపిక

నర్సింహులపేట: ఎస్‌జీఎఫ్ జోనల్ స్థాయి క్రీడలకు 80 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు పీడీ పద్మావతి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని హైస్కూల్ జరిగిన మండల స్థాయి క్రీడలల్లో క్రీడా కారులను ఎంపిక చేశామన్నారు. డోర్నకల్‌లో వచ్చేనెల 6,7 తేదిలలో జోనల్‌స్థాయి క్రీడలు జరుగనున్నట్లు తెలిపారు.

30, 31 తేదీలలో క్రీడా పోటీలు

మరిపెడ: ఈనెల 30, 31తేదీలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు మరిపెడ ప్రభుత్వ పాఠశాలలో క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు పీడీ శంకర్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14, 17 విభాగంలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు.

మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి



దంతాలపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

తొర్రూరు: మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం బీజేపీ నాయకులు తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆపార్టీ మండల అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ విద్యరంగంలో వెనుకబడి ఉన్న జిల్లా కేంద్రంలోనే గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూనివర్సిటీని మంజూరు చేసినప్పటికి స్థలాన్ని సమకూర్చకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన ధోరణితో వ్యవహరించడం తగదన్నారు. కార్యక్రమంలో రంగు రాములు, అనుమాండ్ల ప్రదీఫ్‌రెడ్డి, బొమ్మనబోయిన కుమార్, శేఖర్, నవీన్‌కుమార్, ప్రవీణ్, సంపత్, ప్రశాంత్, పవన్‌కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మహబూబాబాద్‌లో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలోతహసీల్దార్ పాటిబండ్ల సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లాకార్యదర్శి చీకటిమహేష్‌గౌడ్, చంద్రశేఖర్, వెంకన్న, పూర్ణచందర్‌పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు కొమ్ము దేవేందర్, బోగ రమేష్ చందర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే దయాకర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జీపీసిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని కోరారు. అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో మహేందర్, వెంకన్న, నర్సయ్య, ప్రసాద్, లింగమూర్తి, రాజు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు

తొర్రూరు: పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్‌ఎస్ కుమార్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. అద్దెబస్సులను రద్దు చేసి ప్రభుత్వ బస్సులను పెంచాలని కోరారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో నూతన బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. సిబ్బంది కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలన్నారు. మహిళకండక్టర్స్‌కు రాత్రివేళల్లో డ్యూటీలు వేయవద్దని కోరారు. గ్యారేజీ కార్మికులపై పనిభారం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో డిపోఅధ్యక్షుడుప్రభాకర్,కార్యదర్శి చంద్రయ్య, శ్రీలత, శ్రీనివాస్, నాగలక్ష్మి, లచ్చయ్య, యాకన్న, ప్రవీణ్‌పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తాం

దంతాలపల్లి: అర్హులైన వారందరికీ ఆసరా పింఛన్లు అందజేస్తామని ఏపీడీ పి.సుబ్బరావు అన్నారు. మండలంలోని దాట్ల గ్రామంలో ఇటివల తిరస్కరించిన 10 ఆసరా పింఛన్లు, ఇతర 39దరఖాస్తులను మంగళవారం ఆయన పరిశీలించారు. కాగా గ్రామంలో ఓఏపీ పింఛన్లు అనర్హులకే వస్తున్నాయని గ్రామస్థులు ఏపీడీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన విచారించి అనర్హులను తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీపీ నిర్మాణానికి రూ.13లక్షలు మంజూరు

దంతాలపల్లి: మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణానికి రూ.13లక్షల ఈజీఎస్ నిధులు మంజూరు అయినట్లు సర్పంచ్ సూరబోయిన వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

మహబూబాబాద్ టౌన్ : మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదిన వేడుకలను అభిమానులు జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక రైల్వేస్టేషన్ అడ్డాలో ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు ఎస్డీ మునీర్ కేక్‌కట్ చేసి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన చిరంజీవి సినీ రంగంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని చెప్పారు. 40 సంవత్సరాల సినీరంగ చరిత్రలో విభిన్న పాత్రలను పోషించిన చిరంజీవి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిరంజీవి, పవన్‌కళ్యాణ్, రామ్‌చరణ్‌తేజ్ అభిమానులు దాసరి రవిష్, బోనగిరి శేఖర్, కాటయ్య, వీరన్న, పాషా, నగేష్, నవీన్, అనిల్, ముత్తు, రాజు, తాజ్, గౌస్, అశోక్, సురేష్ పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న ఏఐటీయూసీ నేతలు

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

టీఆర్టీసీ ఈయూ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఆర్టీసీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సామూహిక నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం డిపో కార్యదర్శి రఫీక్‌పాషా మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ పోరాటాలు నిర్వహిస్తూ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తుందన్నారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. దీక్షలో మల్లేశం, చందర్, వీరన్న, నర్సయ్య, జమాల్, అప్పయ్య కూర్చున్నారు. సంఘం డిపో గౌరవ అధ్యక్షుడు అజయ్, రేషపల్లి నవీన్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, నర్ర శ్రావణ్, మల్లికార్జున్, మందుల ఆనంద్ దీక్షకు సంఘీభావం తెలిపారు.

పారిశుధ్యం స్పెషల్ డ్రైవ్ కొనసాగించాలి

మునిసిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ కౌన్సిలర్ల వినూత్న ఆందోళన

మహబూబాబాద్ టౌన్: పట్టణంలో అర్ధాంతరంగా నిలిపివేసిన పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్‌ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మునిసిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ కౌన్సిలర్లు మంగళవారం వినూత్నంగా దోమ తెరలు, చీపుర్లతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా అప్‌గ్రేడ్ అయిందే తప్ప అభివృద్ధిలో పురోగతి సాధించలేదని ఆరోపించారు. రోజురోజుకు విస్తరిస్తున్న మానుకోటలో కేవలం 116 మంది పారిశుధ్య సిబ్బంది మాత్రమే ఉన్నారని వారితో నిత్యం పట్టణం మొత్తం శుభ్రం చేసేది ఎలా అని ప్రశ్నించారు. సిబ్బందిని 200కు పెంచాలని డిమాండ్ చేశారు. పారిశుధ్యంపై నిర్వహిస్తున్న స్పెషల్‌డ్రైవ్‌ను అర్ధాంతరంగా నిలిపివేయడం సరికాదన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, దోమల మందు పిచికారి చేయాలని కోరారు. కోతుల బెడద ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తికాల కమిషనర్ లేకపోవడంతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దాస్యం రామమూర్తి, ఎమ్డీ పాతిమా, సీపీఐ పట్టణ కార్యదర్శి సమ్మెట రాజమౌళి, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, నర్ర శ్రావణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మునిసిపల్ కార్యాలయం ఎదుట దోమ తెరలు, చీపుర్లతో ఆందోళన చేస్తున్న సీపీఐ కౌన్సిలర్లు

పారిశుధ్యంపై కౌన్సిల్‌లో సుదీర్ఘ చర్చ

సిబ్బందిని పెంచాలని తీర్మానం

మహబూబాబాద్ టౌన్: మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్‌పర్సన్ భూక్య ఉమ అధ్యక్షతన పాలకమండలి సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి పారిశుధ్యంపైనే సుదీర్ఘ చర్చ జరుగడం విశేషం. వర్షాకాలంలో ఎక్కడా పడితే అక్కడ చెత్త చెదారం ఉంటే సీజనల్ వ్యాధులు బారిన పడే ప్రమాదముందని అన్ని రాజకీయ పార్టీల కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకవచ్చినట్లు తెలిసింది. అర్ధాంతరంగా నిలిపివేసిన పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. శివారు కాలనీల్లో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆయా కాలనీలకు ప్రాతినిధ్య వహిస్తున్న కౌన్సిలర్లు కోరినట్లు సమాచారం. మంజూరైన రూ. 3.26 కోట్లతో నూతన పోల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య సిబ్బందిని పెంచాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. సమావేశంలో ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రావు, వైస్ చైర్మన్ పోమయ్య, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బ్యాంకుల బంద్ ప్రశాంతం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : సమస్యలు పరిష్కరించాలని దేశవ్యాప్తంగా బ్యాంకు అధికారులు మంగళవారం చేపట్టిన బంద్‌లో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో కూడ బంద్ కొనసాగింది. బ్యాంకింగ్ రంగంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక సంస్కరణలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఆంధ్రాబ్యాంక్, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకతీయ గ్రామీణబ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, సొసైటీ బ్యాంకుల బంద్ ప్రశాంతంగా ముగిసింది. బ్యాంకు సిబ్బంది అదనపు పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారని, యాజమాన్యం ఒత్తిడి కూడ ఎక్కువైందని, ఇన్సురెన్స్ పథకాలు పెరిగిపోవడమే కాకుండ వాటిని అమలుపర్చడంలో తీవ్ర మనస్తాపానికి ఉద్యోగులు గురవుతున్నారు. గతంలో బ్యాంకుల ద్వారా డిపాజిట్‌లను సేకరించడంతో పాటు ఖాతాదారులకు లోన్ సౌకర్యాలు కూడ కల్పించడం వల్ల లబ్ధిచేకూరేది. బ్యాంకులను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం ఈ సంస్కరణలు చేపట్టిన నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగులు అందుకు నిరసనగానే బంద్ నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బ్యాంకులు మూతపడడంతో ఖాతాదారుల లావాదేవీలు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

గుమస్తా కుమార్తె చికిత్స కోసం ఆర్థిక సహాయం

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో గుమస్తాగా పనిచేస్తున్న కొండబోయిన శ్రీను కుమార్తె ప్రియాంక మెదడుకు సంబంధించిన సమస్యతో నిమ్స్ ఐసీయూలో చికిత్సపొందుతుండడంతో ఆయనకు గుమస్తాల సంఘం తరపున రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ డబ్బులను టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా శ్రీను సోదరుడు అశోక్‌కు సోమవారం మార్కెట్ కార్యాలయం వద్ద అందజేశారు. ప్రియాంక చికిత్స కోసం తమవంతు సహకారాన్ని అందిస్తామని భరత్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి చిదిరాల వసంతరావు, గుమస్తాల సంఘం అధ్యక్షుడు మిర్యాల యాకయ్య, ముత్యాల శివకుమార్, మాడాల ఐలయ్య, కంది సోమయ్య, మంకు యాకూబ్‌రెడ్డి, చంద్రారెడ్డి, బండి ప్రభాకర్, కట్టయ్య, సంతోష్ పాల్గొన్నారు.

'కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మంద కిశోర్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాశాల ఎదుట మంగళవారం సంఘం ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కళాశాలలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని, వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవటంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారన్నారు. జూనియర్ కళాశాలలో వొకేషనల్(ఎమ్మెల్టీ) కోర్సులో 40 మంది విద్యార్థినులు విద్యనభ్యసిస్తుండగా ఒక్కటే బాత్‌రూం ఉందన్నారు. కళాశాలలో మహిళా అధ్యాపకులు ఉండగా వారు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళాశాలలో స్వీపర్లు లేకపోవటంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ ఉష, ప్రవీణ్, కవిత, ప్రమీల, రమాదేవి, రెడ్డి, మురళీకృష్ణ, యువరాజ్, శ్రీను, శేఖర్, రజిత, నవీన్ పాల్గొన్నారు.

మార్కెట్ గేటు ఎదుట నిలిచిన వాహనాలు

కేసముద్రం : కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఎదుట సోమవారం రైతుల సరుకులతో కూడిన వాహనాలు భారీ సంఖ్యలో నిలిచాయి. మార్కెట్లో ఈనెల 18న ఎలక్ట్రానిక్-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలో కొనుగోళ్లు ప్రారంభించారు. ఆన్‌లైన్ ద్వారా సరుకులకు టెండర్లు నిర్వహించాలంటే ఉదయం 8 గంటలోపు సరుకులు తీసుకురావాలని మార్కెట్ పాలకమండలి, అధికారులు కొద్దిరోజులుగా ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు ఉదయం 8.30 గంటలకు గేట్లు మూసేశారు. దీంతో ఆ తర్వాత వచ్చిన సరుకుల వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. 10 గంటల ప్రాంతంలో గేట్లను తెరిపించి సరుకును యార్డులోకి పంపించారు. ఈ విషయంపై చైర్‌పర్సన్ బీరవెల్లి ఉమభరత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఈ-నామ్ విధానంలో ఉదయం 8 గంటలలోపు సరుకులు యార్డులో ఉంటేనే కొనుగోళ్లు నిర్వహించేందుకు వీలుంటుందని, రైతులకు సమయపాలనను అలవాటు చేసేందుకే గేట్లు బంద్ పెట్టించినట్లు చెప్పారు.

మాజీ ప్రజాప్రతినిధులకు పింఛన్ అందించాలి

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ రాష్ట్రంలోని మాజీ గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు పింఛన్ అందించాలని మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌ల సంఘం జిల్లా కన్వీనర్లు ఆంగోతు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మహబూబాబాద్ తహసీల్దార్ విజయ్‌కుమార్‌కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. నిత్యం ప్రజాసమస్యలపై స్పందిస్తూ ఐదు సంవత్సరాలపాటు ప్రజాసేవకు అంకితమైన వారికి పింఛన్ అందజేసి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజ్మీర కాంతి, బుచ్చిరెడ్డి, హన్మంతు, అనిత, పద్మ, సేవ్యా, శాంతి, లకుపతి, శ్రీనివాస్, ఎల్లయ్య, వెంకన్న, భద్రమ్మ, సహదేవ్, ఈశ్వరయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

కలం యోధుడు షోయబుల్లాఖాన్ వర్ధంతి

మహబూబాబాద్ టౌన్: తెలంగాణ ప్రాంత మొట్టమొదటి జర్నలిస్టు, కలం యోధుడు మానుకోట వాసి షోయబుల్లాఖాన్ వర్ధంతిని మంగళవారం జిల్లా కేంద్రంలో నేనుసైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో షోయబుల్లాఖాన్ పేరిట మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నేనుసైతం కార్యదర్శి సలీమా, నేనుసైతం వ్యవస్థాపకులు మహ్మద్ సుభానీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోశయ్య, ఎం.రాంబాబు, చింతనూరి మల్లేష్, వెంకటేశ్వర్లు, మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, యుగేందర్, శివరాజు, రమేష్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో...

ఐజేయూ అనుబంధ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో షోయబుల్లాఖాన్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి టీయూడబ్ల్యూజే జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కల్లూరి ప్రభాకర్, జిల్లా అధ్యక్షకార్యదర్శులు చిత్తలూరి శ్రీను, ఆవుల యుగేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు బోనగిరి శ్రీనివాస్, గాడిపల్లి శ్రీహరి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు పిల్లలకు 100 శాతం రాయితీ ఇవ్వాలి...

మహబూబాబాద్ అగ్రికల్చర్: జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టు పిల్లల విద్యాభ్యాసానికి ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులో 100 శాతం రాయితీ ఇవ్వాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే-143) జిల్లా కన్వీనర్ పర్కాల రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి నాగేశ్వర్‌రావుకు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన డీఈవో నాగేశ్వర్‌రావు 100 శాతం రాయితీ కల్పించే విధంగా ప్రైవేట్ పాఠశాలలకు సర్క్యులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో మహమూద్ అలీ, జర్నలిస్టులు వర్మ, మధు, బొమ్మకంటి రమణ, రాధకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న జర్నలిస్టులు

తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి

గూడూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతీ ఒక్క ద్విచక్రవాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని గూడూరు సీఐ బి.రమేష్, ఎస్సై టి.రామారావు అన్నారు. గూడూరులో ద్విచక్రవాహనదారులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ ఉంటే ప్రమాదాలు జరిగినా ప్రాణహాని ఉండదన్నారు. ప్రభుత్వం కూడా ప్రజల ప్రాణాలను కాపాడడానికే ఈ నిర్ణయం తీసుకుందన్నారు. అనంతరం జిల్లా కేంద్రానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పడాల సురేందర్, దారం శ్రీనివాస్, శివరాత్రి సంపత్ పాల్గొన్నారు.



గూడూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ర్యాలీకి తరలిన వాహనదారులు

కేసముద్రం : జిల్లా కేంద్రంలో హెల్మెట్‌లపై అవగాహన కల్పిస్తూ సోమవారం నిర్వహించిన ర్యాలీలో పాల్గొనేందుకు కేసముద్రం నుంచి పలువురు ద్విచక్ర వాహనదారులు తరలివెళ్లారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం నుంచి హెల్మెట్ ఉన్న 30 మంది వాహనదారులను ర్యాలీగా తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుగులోత్ వీరునాయక్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రవినాయక్ పాల్గొన్నారు.



పార్ట్‌నర్స్ కావలెను

★ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వెస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్ట్‌నర్స్ (వర్కింగ్ / స్లిపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర : 7981369597

AJW- 395971

WANTED

★ మా వెల్‌నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడి ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966

AJW-395965

మెస్ వర్కర్స్ కావలెను

★ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మెస్‌లో పని చేయుటకు మాస్టర్‌కుక్ మరియు మెస్ వర్కర్స్ కావలెను. సంప్ర: 9700999786

AJW-395966

WANTED

★ Wanted 8th to 10th Physics Tr Male / Female, 6 Periods Salary Rs. 18000 School Timings 8-45 am to 5-15 pm Walk in Interview, Rising Sun School, Kothawada, Wgl. Cont : 8333996260

AJW- 10929

WANTED

★ శ్రీ కన్సల్‌టెంట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ (F) & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అర్హత: Any Degree. Cont: 8686968888, 9985751410

AJW-395913

WANTED

★ Any Inter - Degree చదివిన అభ్యర్థులు Computer Operator (M/F) డాటా ఎంట్రీ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్ & టెలికాలర్స్ కావలెను. జీతం: 5000-8000/- సెల్: 8297193183

AJW-211

అర్జంట్‌గా కావలెను

★ Wgl, Hnk, Kzpt లోకల్‌లో పనిచేయుటకు అర్జంట్‌గా సెక్యూరిటీగార్డ్స్ M/F టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అర్జంట్‌గా కావలెను. జీతం : 6000 నుండి 10,000/- వరకు పూర్తి వివరాలకు సంప్ర : 8008069072

AJW- 395735

WANTED FLEX DESIGNER

★ హన్మకొండలో గల ప్రముఖ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులో వర్క్ చేయుటకు Photoshop డిజైనర్ కావలెను. అనుభవం గల వారికి జీతం: 10,000/-లు, సంప్ర: 9177455451, 8522023535

AJW-3806

కావలెను

★ ప్రముఖ సంస్థ (HNK) సుబేదారి నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. వ: 20-30 Years అ: 10th to డిగ్రీ. Cont: 7032860151

AJW-10949

WANTED

★ పాఠశాలలో / ఇంటిలో పని చేయుటకు భార్యాభర్తల జంట కావలెను. వసతి మరియు (02) పిల్లలకు విద్య ఉచితంగ ఇవ్వబడును. జీతం రూ: 5000+5000/-. సంప్ర: 8886061234, 9885552497

AJW-404954

ఉద్యోగావకాశాలు

⊸ సిరిభూమి డెవలపర్స్ నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 9885122345, 8897544844

AJG-400908

WANTED

వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం. వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/Plastic Covers మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎక్స్‌క్యూటివ్ కావలెను. వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం లభించును. Note: No Fees - Direct Job (Only For Gents) విద్యార్హత: 10వ తరగతి నుండి డిగ్రీ. , వయస్సు: 25సం॥ నుండి 35సం॥ శ్రీరాజా బ్యాగ్స్, డోన్, కర్నూలు జిల్లా. Contact No: 94406 52285, 99638 62168.

AJL_390921

ఇల్లు అమ్మబడును

★ HNK అయ్యప్ప గుడి (ములుగురోడ్డు) నిర్మల పైపుల ఫ్యాక్టరి ముందు రోడ్డులో ఇల్లు అమ్మబడును. 100/Sq యార్డ్స్‌లో, 40 ఫీట్ రోడ్డు సింగిల్ బెడ్‌రూమ్ మరియు మీ సొంత స్థలములో S.F.T పద్ధతిలో కట్టి ఇవ్వబడును. సంప్ర: 7207172289

AJW-395962

ఫర్నిచర్ అమ్మబడును

★ వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా 3 ఫ్లోర్లు గల M.S. బ్రదర్స్ రెడిమెడ్ షోరూమ్ ఫర్నిచర్ అమ్మకానికి కలదు. సంప్ర : 9396526555, 7993163634

AJW-405005

HOUSE / PLOT FOR SALE

★ రెడ్డి కాలనీ - 3 లోని N/F 150 గ॥ల 6 రూములు గల ఇల్లు మరియు కిట్స్ ఎదురుగా 245 గ॥ల (40 X 55), E/F కమర్షియల్ ప్లాట్ కావలసినవారు సంప్ర : 7386679932

AJW-3805

లేడిస్ హాస్టల్ అమ్మబడును

★ నర్సంపేటలో గల నెక్కొండ రోడ్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల లేడిస్ హాస్టల్ అమ్మబడును. 30 Beds, 10 Members కలరు. పూర్తి వివరాలకు సంప్ర: 9885806174

AJW-395734

SHOP FOR SALE

★ Hanamkonda Prime Location లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర : 8978909631

AJW- 395968

PLOT FOR SALE

★ Plot for Sale Yadadri Spectra-100 Yards, E/F @ Rs.4000 (Negotiate) & Masaipet Enclave-100 Yards, W/F @ Rs.3500 (Negotiate) Cont: 929392093, 9000943453

AJW-3804

TO-LET

★ Spacious Family Portion with All Facilities Including Car Parking, H.No : 2-5-721, Opp : Raman High School, Subedari, Hanamkonda. Cont : 9390120460, 7288894096

AJW-395915

TO-LET

★ Tolet Office or House in Kakatiya Colony 1500 Sft 2 BHK Front & Pooja Room with Putti Cubbord. Cont : 9849549468

AJW-240

HOUSE FOR RENT

★ వరంగల్ దేశాయిపేట్ రోడ్ శ్రీనివాస కాలనీలో 2BHK ఇండిపెండెంట్ హౌస్ కిరాయికి ఇవ్వబడును. Rent 10,000 Rs. Cont: 9849223070

AJW-405009

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206

AJW-405008

నిరుద్యోగులకు శుభవార్త

వరంగల్‌లో పేరొందిన కంపెనీలో పార్ట్/ఫుల్ టైంగా వర్క్ చేయడానికి 20 సం॥లు పైబడిన స్త్రీ/పురుషులు వెంటనే అర్జెంటుగా సంప్రదించండి. సెల్: 86399 96803, 97033 64250.

AJL-390796

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5944

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont : 9849145043, 9866584455.

AJW-395760

అద్భుత అవకాశం

★ మొబైల్ నుండి ఔషధ మొక్కల గురించి Whats Up Face Book ను ఉపయోగిస్తు ఆదివారము మాత్రమే పని చేస్తు డబ్బు సంపాదించే అవకాశం ఇలాంటి అవకాశము వరంగల్‌లో మొదటిసారి వివరాలకు అమృత టాకీస్ లైన్ పోచమ్మ గుడి ఎదురుగా " అద్భుతం రహస్యం " అద్భుతం స్టోర్ గుడిబండల్ హన్మకొండ. సంప్ర: 7382333356

AJW-914

మేరి క్యాండిల్స్

★ మా వద్ద క్యాండిల్ తయారి శిక్షణ ఇవ్వబడును. And 100% బై బ్యాక్ సౌకర్యం కలదు. 250/- రుసుము వర్తించును. హోమ్‌నీడ్స్ తయారి శిక్షణ ఇవ్వబడును. Hnk సంప్ర: 8297263586, 8074135594

AJW-913

కంప్యూటర్ శిక్షణతో జాబ్ గ్యారంటీ

★ ఒక నెలలోనే DTP శిక్షణ ఇచ్చిజాబ్ ఇవ్వబడును. CCA, DCA, PGDCA, Video & Audio & Editing కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్ Opp: DIG బంగ్లా సుబేదారి HNK. Cell: 7981604859

AJW-10924

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్ టెక్, MBA, M.Phil, P.hd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజి. HNK Cell: 9346634381

AJW-10945

EDUCATION

★ One Sitting / Year wise, 10th, Inter (NIOS), Degree, P.G, MBA, MCA, Diploma, B.Tech & Ph.D, Exams is Aug / Sep Cont: Students College HNK Cell: 9347209489, WGL Cell: 9246898541

AJW-5950

కార్తికేయ కార్స్

★ I 20 Sport's 12, Magna 13, Swift VOI 11,12, Dizer 09, Alto 04, Zen"D"03, I, DLS, 06 Maruthi 800, 01,08, Tavera Ownplate: 07,12, Taxi Plate 13, Opp: Green Wood School Cont: 9849371226, 9000107227

AJW-395841

భద్రకాళి హౌసింగ్ లోన్స్

★ పర్సనల్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, పాన్‌కార్డు చేయబడును. సంప్ర : 9063016858 - WGL, 9063016859 - HNK.

AJW-2782

LOANS

★ DHPPL NBFC Company registered by RBI .Provides Agriculture, Business, Project, Personal, Education, Mortgage Loans, **Contact:7087000606** AJH-281

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు

రూ. 250/- మాత్రమే.

అదనపు లైనుకు రూ. 45/-

గమనిక: మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.



కేసముద్రంలో మాట్లాడుతున్న భరత్‌కుమార్‌రెడ్డి

'సీఎంకు అవార్డు రావడం గర్వకారణం'

కేసముద్రం : నూతన వ్యవసాయ విధానాలను అవలంభిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బెస్ట్ అగ్రికల్చర్ పాలసీ అవార్డు దక్కడం తెలంగాణకే గర్వకారణమని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి అన్నారు. కేసముద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2001లో టీఆర్ఎస్ ఆవిర్భావ సమయంలో కేసీఆర్ కన్నకలలను నూతన రాష్ట్రంలో నెరవేరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ వోలం చంద్రమోహన్, సొసైటీ చైర్మన్ వెంకన్న, కొమ్మాల్‌రెడ్డి, మదార్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

❖ సినిమాలు ❖

వరంగల్ అర్బన్ జిల్లా

వరంగల్

దేవి: గౌతమ్ నందా
ఎస్-2 సినిమాస్: నేనే రాజు నేనే మంత్రి, లై, జయ జానకి నాయక, ఫిదా, ఆనందో బ్రహ్మ
వెంకట్రామ: ప్రతిక్షణం
రాధిక: జయ జానకి నాయక
రామ్: ఫిదా
లక్ష్మణ్: లై
జెమిని స్ర్కీన్-1: నేనే రాజు నేనే మంత్రి
జెమిని స్ర్కీన్-2: ఆనందో బ్రహ్మ
రామకృష్ణ: లై

హన్మకొండ

అమృత: ఫిదా
అశోక: జయ జానకి నాయక
శ్రీ విజయ: నేనే రాజు నేనే మంత్రి
శ్రీదేవిమాల్: లై, జయ జానకి నాయక
శ్రీదేవిమాల్: ఫిదా, టాయిలెట్, ఆనందో బ్రహ్మ
శ్రీదేవిమాల్: నేనే రాజు నేనే మంత్రి

కాజీపేట

భవాని: జయ జానకి నాయక
శాంభవి: లై

● మహబూబాబాద్

మహబూబాబాద్

ముకుంద్ : జయజానకినాయక
లక్ష్మి : లై
వెంకట్రామ : నక్షత్రం
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి

కేసముద్రం

మోహన్ : లై

మరిపెడ

వెంకటేశ్వర: వైశాఖం
లక్ష్మి : ఫిదా
శాంతి : గౌతమ్‌నందా

డోర్నకల్

శ్రీలక్ష్మి : డీజే దువ్వాడ జగన్నాథం

తొర్రూరు

రామకృష్ణ : ఫిదా
అశ్విని : జయజానకినాయక
వెంకటేశ్వర : లై

-మహబూబాబాద్ టౌన్

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 5, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విందు వినోదాలు, వేడుకలకు ఖర్చులు అంచనాలు మించుతాయి. ఆరోగ్యం, ఆహార విషయాలపై శ్రద్ధ చూపించాలి. రిటైల్, హోటల్, వైద్య రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములతో ఉల్లాసంగా వేడుకల్లో పాల్గొంటారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. పెట్టుబడుల్లో నిదానం అవసరం. లాభిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మిథునరాశి: (మే21-జూన్21): ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. రియల్ ఎస్టేట్, రిటైల్, గృహనిర్మాణ రంగాలు పట్టుదలతో లక్ష్యాలు సాధిస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరులు, బంధుమిత్రులను కలుసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాల్లో కొంత అసౌకర్యానికి గురవుతారు. ఒక సమాచారం కలవరపెడుతుంది. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పెట్టుబడుకు సంబంధించిన నిర్ణయాలు వాయిదా వేయండి. షాపింగ్‌లో వస్తువుల నాణ్యత గమనించండి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. వ్యక్తిగత అవసరాల కోసం ఖర్చు చేస్తారు. కీలక నిర్ణయాలు వాయిదా వేయండి. మీ నిర్ణయాలను సమీక్షించుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. పెట్టుబడుల్లో నిదానం అవసరం. ప్రయాణాల్లో చికాకులు తప్పకపోవచ్చు. సినీ రాజకీయ రంగాలవారికి ప్రోత్సాహకరం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బృంద కార్యక్రమాల్లో అసౌకర్యానికి గురవుతారు. స్నేహితులు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ మర్యాదలకు భంగం కలిగే అవకాశంఉంది. కుటుంబ పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. ప్రయాణాలు,చర్చలు సత్ఫలితాలను ఇవ్వకపోవచ్చు. ఒక సమాచారం ఆందోళన కలిగిస్తుంది. న్యాయ,బోధన, కన్సల్టెన్సీ రంగాల వారికి శుభప్రదం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మనసును ఏదో వెలితి వెంటాడుతుంది. పూజలు, వేడుకలు, సంస్మరణల్లో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో నాణ్యత గమనించండి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో వేడుకలు, విందుల్లో పాల్గొంటారు. కొత్త పరిచయాలు లాభిస్తాయి. సాహస ప్రయత్నాలకు, పందాలకు అనుకూల సమయం కాదు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గణపురం మత్స్య సొసైటీ అధ్యక్ష ఎన్నిక వాయిదా





ఆందోళన చేస్తున్న టీడీపీ శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు, రోడ్డుపైకి వస్తున్న టీఆర్ఎస్ శ్రేణులను వెనక్కు పంపిస్తున్న పోలీసులు

ఎన్నిక నిలిపివేతపై టీడీపీ నిరసన

స్వతంత్ర డైరెక్టర్‌ను కిడ్నాప్ చేశారని టీఆర్ఎస్ ఆందోళన

రోడ్డుపై ఇరువర్గాల మోహరింపుతో ఉద్రిక్తత

పోలీస్‌స్టేషన్‌కు తరలించిన పోలీసులు

గణపురం(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లా గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రం సరస్సు మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఎన్నిక నిలిపి వేస్తున్నట్లు మత్స్య శాఖ అధికారులు మంగళవారం ప్రకటించారు. సోమవారం జరిగిన ఎన్నికల్లో టీడీపీ బలపరచిన నలుగురు అభ్యర్థులు ఒక స్వతంత్ర అభ్యర్థి, టీఆర్ఎస్ బలపరిచిన నలుగురు అభ్యర్థులు గెలిచిన విషయం తెలిసిందే. ఇందులో స్వతంత్రంగా గెలుపొందిన మునిగాల రమేష్ టీడీపీకి మద్దతు ప్రకటించడంతో అధ్యక్ష ఎన్నిక వివాదస్పదమైంది.

నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తైన తెల్లవారి అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుంది. మంగళవారం ఉదయం 11గంటలకు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. కానీ, మత్స్య శాఖ అధికారులెవరూ రాకపోవడంతో టీఆర్ఎస్ శ్రేణులు కావాలనే ఎన్నికను ఆపుతున్నారని టీడీపీ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు.

డీఎస్పీ దక్షిణామూర్తి ఆధ్వర్యంలో ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, శ్రీకాంత్ రోడ్డుపై బైఠాయించిన టీడీపీ శ్రేణులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. టీఆర్ఎస్ నాయకులకు, మత్స్య శాఖ అధికారులకు వ్యతిరేకంగా టీడీపీ కార్యకర్తలు నినదిస్తుండడంతో డీఎస్పీ కలుగజేసుకుని వారిని వెళ్లిపోవాల్సిందిగా హెచ్చరించారు. ఈ సమయంలోనే టీఆర్ఎస్ శ్రేణులు టీడీపీకి వ్యతిరేకంగా నినదిస్తూ రోడ్డుపైకి వస్తుండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలేశారు.

స్పష్టతలేని ఎన్నికల అధికారి ఉత్తర్వులు..

ఎన్నిక సరైన పద్ధతిలో జరుగలేదని, అర్హులైన వారి పేర్లు జాబితాలో లేవని టీఆర్ఎస్‌కు చెందిన అల్లం స్వామి, పెండాల శ్రీను, అల్లం రవి, నిమ్మలవేని నర్సయ్య, పర్శబోయిన రమేష్, నిమ్మనవేని యాదగిరి మత్స్య కార్మికులు సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేశారు. దీంతో అధ్యక్ష ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు జి.కల్యాణ్‌కుమార్ ఓఎస్డీ మత్స్య శాఖ ద్వారా రద్దు ఉత్తర్వులు అందడంతో అధ్యక్ష ఎన్నిక వాయిదా పడింది. కాగా, ఎన్నికల అధికారి వేణుగోపాల్ రద్దు లేఖలో కూడా స్పష్టతలేకపోవడంతో టీడీపీ నాయకులు టీఆర్ఎస్ వైఖరిపై మండిపడుతున్నారు.

ఎన్నికలు జరుగకుండా అడ్డుపడుతున్న స్పీకర్

టీడీపీ డైరెక్టర్లకు బెదిరింపులు

టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు



సమావేశంలో మాట్లాడుతున్న గండ్ర సత్యనారాయణరావు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి: గణపురం మత్స్య సహకార సంఘం ఎన్నికలు సజావుగా జరగకుండా స్పీకర్ మధుసూదనాచారి, ఆయన తనయులు అడ్డుపడుతున్నారని, టీడీపీ మద్దతుతో గెలిచిన డైరెక్టర్లను బెదిరించడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని టీడీపీ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గణపురం గణపసముద్రం మత్స్య సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు మంగళవారం ఎన్నికలు జరగాల్సి ఉండగా, అధ్యక్ష పదవిని టీడీపీకి మద్దతునిచ్చిన డైరెక్టర్లు ఎక్కడ గెలుచుకుంటారోనన్న భయంతో స్పీకర్, ఆయన కుమారులు ఎన్నికలు జరగకుండా అడ్డుపడ్డారని ధ్వజమెత్తారు.


స్పీకర్ మనుషులు గత రాత్రి నుంచి డైరెక్టర్ల ఇళ్ళకు వెళ్లి వారిని నజరానాలతో లొంగదీసుకునే ప్రయత్నం చేశారని, వినకపోవడంతో బెదిరింపులకు దిగారన్నారు. అప్పటికీ వారు దిగిరాకపోవడంతో అధికార బలంతో ఎన్నికలు నిలిపివేశారన్నారు. మత్స్య సహకార సంఘం ఓటర్లలో ఇంకా కొంత మంది ఓటింగ్‌లో పాల్గొనవలసి ఉన్నందువల్ల అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి పదవులకు ఎన్నికలు జరపకుండా నిలిపివేయాలని రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి ద్వారా జయశంకర్ జిల్లా కలెక్టర్‌కు లేఖ రాయించారని తెలిపారు. దీంతో చివరి నిమిషంలో ఎన్నికలు వాయిదావేసినట్టు గణపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీసు అంటించారన్నారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపాల్సిన జిల్లా మత్యశాఖాధికారి వేణుగోపాల్, కలెక్టర్ అధికారపార్టీ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.

సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరు ఆశోక్‌కుమార్, సయ్యద్ మన్సూర్ హుస్సేన్ చాడా రఘునాధరెడ్డి, హన్మకొండ సాంబయ్య, మార్గం సారంగం, ఎండీ రహీం, కుసుమ శ్యాం, గొల్లపల్లి ఈశ్వరాచారి, గణపురం మత్స్య కార్మిక సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

సింగరేణిలో ఓసీపీల పేరుతో కబ్జాలు

మావోయిస్టు పేరుతో భూపాలపల్లి కేటీకే 2వ గని ప్రహారీకి వాల్‌పోస్టర్లు

ఆరా తీస్తున్న పోలీసులు



వెలిసిన వాల్‌పోస్టర్

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి: సింగరేణి ప్రాంతంలో 30 ఏళ్లుగా భూనిర్వాసితులు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు లేవని మావోయిస్టు కేకేడబ్ల్యూ కార్యదర్శి దామోదర్ పేరుతో వెలిసిన వాల్‌పోస్టర్లలో ఆరోపించారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 2వ గని ప్రహారీకి వెలిసిన వాల్‌పోస్టర్లు కలకలం రేపాయి. కేకేడబ్ల్యూ కార్యదర్శి పేరున వెలిసిన ఈ వాల్‌పోస్టర్ లో పలువురిని హెచ్చరించడం చర్చనీయాంశంగా మారింది.

కాగా, ప్రజలను మభ్యపెట్టి, అమాయకులైన ఎస్సీ, ఎస్టీల విలువైన భూములను లాక్కుని వారికి జీవనం లేకుండా చేశారని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు. ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు కింద 1500ఎకరాలు తీసుకున్నారని, అందులో 100ఎకరాల భూ కుంభకోణం జరుగగా, నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా విచారణ జరిపి ఎనిమిది మందిపై కేసు పెట్టి ఎందుకు రిమాండ్‌కు పంపలేదని ప్రశ్నించారు. ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలో ఉండి కూడా రైతులకు న్యాయం చేసిందేమీ లేదని పేర్కొన్నారు. స్పీకర్ మధుసూదనాచారి, ముగ్గురు కుమారులు ఊళ్లు పంచుకుతింటున్నారని ఆరోపించారు. నాడు ఓసీలు వద్దన్న కేసీఆర్ ఇప్పుడు ఓసీలు తీస్తూ ఊళ్లకు ఊళ్లు ఎందుకు బొందలగడ్డలు చేస్తున్నారో తెలుపాలని ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొన్నారు.

చల్లూరి సమ్మయ్య, మధు, బుర్ర రమేష్, సిద్ధు, చిన్న రాజయ్య భూకబ్జాలకు పాల్పడుతూ జనాన్ని భయపెడుతున్నారని ఇదివరకే చాలాసార్లు హెచ్చరించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకోకపోతే శిక్ష తప్పదని ఆ వాల్‌పోస్టర్‌లో హెచ్చరించారు. అయితే ఈ పోస్టర్లు అసలివా..? నకిలీవా అనే చర్చ సాగుతోంది. వాల్‌పోస్టర్‌ను తొలగించిన పోలీసులు వాటి విషయమే ఆరా తీస్తున్నారు.

మానుకోటను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

హెల్మెట్‌లను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలి

అవగాహన సదస్సులో మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా



హెల్మెట్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా, ఎస్పీ కోటిరెడ్డి

మహబూబాబాద్ క్రైం : వాహనదారులు హెల్మెట్‌లు ధరించి రోడ్డు ప్రమాదాలను నివారించి మహబూబాబాద్‌ను ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హెల్మెట్‌పై అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రీతిమీనా, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.

స్థానిక ఎన్టీఆర్‌స్టేడియం నుంచి ప్రారంభమైన ద్విచక్రవాహనాల హెల్మెట్ అవగాహన ర్యాలీ వివేకానంద సెంటర్, ఆర్యూబీ మీదుగా నెహ్రూసెంటర్‌కు కొనసాగింది. ఆపై మదర్ థెరిస్సా సెంటర్‌లో నిర్వహించిన హెల్మెట్ అవగాహన సదస్సులో కలెక్టర్ ప్రీతిమీనా మాట్లాడుతూ యుక్తవయస్సులో ఉన్న పిల్లలకు తల్లిదండ్రులు విలువైన ద్విచక్రవాహనాలు కొనిస్తూ హెల్మెట్‌లను ఇవ్వడం మరిచిపోతున్నారన్నారు. జిల్లాలో తొలిసారి నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీకి 16 మండలాల్లోని 18 పోలీస్‌స్టేషన్ పరిధి నుంచి 200 మంది పోలీసులు, జిల్లా కేంద్రంలోని 300 మంది యువకులు ద్విచక్రవాహనాలతో పాల్గొనడం హర్షణీయమని అందుకు కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించారు.

ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ కొత్తజిల్లా ఆవిర్భవించాక 75ద్విచక్రవాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, అందులో 40 మంది ప్రాణాలు కోల్పోగా 60 మందికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. జిల్లా రవాణాశాఖ అధికారి భద్రునాయక్ మాట్లాడుతూ జిల్లాలోని పట్టణాల్లో కూడా ఇలాంటి ర్యాలీలు, సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.

సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, నాటికల రూపంలో హెల్మెట్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించి ఆలరించారు.

ఈ కార్యక్రమంలో మానుకోట, తొర్రూరు డీఎస్పీలు రాజమహేంద్రనాయక్, రాజారత్నం, ఎస్‌బీ సీఐ శ్రీనివాసరాజు, ఆర్ఐ నర్సయ్య, ఆర్ఎస్సై సతీష్, డీఎఫ్‌వో కిష్టగౌడ్, డీపీఈవో దశరథ్, డీఈవో నాగేశ్వర్‌రావు, ఎక్సైజ్ సీఐ రమేష్‌చందర్, సీఐలు జబ్బార్, ముత్తులింగయ్య, రాజయ్య, శ్రీనివాస్, రమేష్‌నాయక్, చేరాలు, సాంబయ్య, ఎస్సైలు, ట్రాఫిక్ ఎస్సైలు పాల్గొన్నారు.

రామప్ప ఆలయ ప్రాకారాన్ని పరిశీలించిన పురావస్తు అధికారులు



ప్రాకారాన్ని పరిశీలిస్తున్న అధికారులు

వెంకటాపురం(రామప్ప) : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం ఇటీవల కూలిపోగా పురావస్తుశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆశాఖ ఏఈ జిలానిపాషా మాట్లాడుతూ కూలిన ప్రాంతాన్ని కొలతలు తీసుకున్నామని, త్వరలో పనులు చేపడతామన్నారు. జిల్లా పురావస్తుశాఖ అధికారి మడిపెల్లి మల్లేషం, సర్వేయర్ ప్రశాంత్, రామప్ప కోఆర్డినేటర్ నాగరాజు ఉన్నారు.

'పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి'

వడ్డేపల్లి(హన్మకొండ): రిటైర్డ్ పెన్షనర్స్, పర్సన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ తూపురాణి సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ వడ్డేపల్లి టీచర్స్ కాలనీ ఫేస్-1లోని కమ్యూనిటీ హాల్‌లో డి. రామచంద్రాచార్యుల అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8 డిమాండ్లపై పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శికి గత జూలై 27న కలిసి ఇచ్చిన మినిట్స్ ప్రకారం 10వ పీఆర్‌సీ రికమండ్ చేసిన మేరకు 70 సంవత్సరాల నుంచి అడిషనల్ క్వాంటం ఇచ్చినట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు తెలంగాణ ఇంక్రిమెంట్ మాదిరిగా పారితోషికం ప్రకటించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పెండ్యాల బ్రహ్మయ్య, శంకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం

విజన్-2041 లక్ష్యంగా రూపకల్పన

'కుడా' ప్రాజెక్టులపై త్వరలో మంత్రి కేటీఆర్ సమీక్ష

కుడా' చైర్మన్ మర్రి యాదవరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి

వరంగల్ సిటీ: 2018 జనవరి నాటికి వరంగల్ మహానగర మాస్టర్‌ప్లాన్ సిద్ధం కానున్నట్లు కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ మర్రి యాదవరెడ్డి వెల్లడించారు. మంగళవారం హన్మకొండలోని 'కుడా' కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజన్-2041 లక్ష్యంగా మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. జనవరి నాటికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలన్న మంత్రి కేటీఆర్ ఆదేశాలకు మేరకు ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. 2013లోనే మాస్టర్‌ప్లాన్ రూపకల్పన జరిగిందని అయితే స్మార్ట్‌సిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఔటర్ రింగురోడ్డు, టెక్స్‌టైల్ పార్కు వంటి భారీ ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకొని ఆ మేరకు నూతన మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని మంత్రి కేటీఆర్, డిప్యూటీ సీఎం ఆదేశించడంతో ఆ మేరకు నూతన ప్లాన్ రూపకల్పన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

విభిన్న వర్గాల అభిప్రాయాల సేకరణ..

'లీ' అసోసియేట్స్ సంస్థ మాస్టర్‌ప్లాన్ రూపకల్పనలో భాగంగా నగరంలోని వివిధ సంస్థలు, ప్రభుత్వాధికారులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ఇలా విభిన్న రంగాలకు చెందిన వారి అభిప్రాయాలను ఇప్పటికే సేకరిస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా మహానగర భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకొని మాస్టర్‌ప్లాన్ రూపకల్పన చేస్తున్నట్లు యాదవరెడ్డి తెలిపారు. అందరి అభిప్రాయాల సేకరణ తదుపరి జనవరి నాటికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేయాలనే ప్రణాళికలతో ఉన్నట్లు చెప్పారు.

అనుమతులు లేని ప్లాట్లను కొనొద్దు..

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ అనుమతులు లేని ప్లాట్లను కొనుగోలు చేయవద్దని, లే-అవుట్ ప్లాట్లనే కొనుగోలు చేయాలని చైర్మన్ యాదవరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొందరు లే-అవుట్‌లుగా చూపిస్తూ విక్రయాలు జరుపుతున్నారని, మడిపల్లిలో ఇలాంటి విక్రయాలు తమ దృష్టికి వచ్చినట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో అన్ని వివరాలు పొందుపరచామని ఆ మేరకు ఆన్‌లైన్‌లో లే-అవుట్ ప్లాట్, డీపీ నెంబర్ వంటి వివరాలను పొందవచ్చన్నారు. లేని పక్షంలో నేరుగా 'కుడా' కార్యాలయాన్ని సంప్రదించవచ్చని యాదవరెడ్డి సూచించారు. అనధికార లే-అవుట్లను గుర్తిస్తున్నామని, ప్లాట్ల విక్రయదారులపై కఠిన చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే అనధికార లే-అవుట్ల వివరాలను వెల్లడిస్తామన్నారు. హన్మకొండ కొత్త బస్టాండ్ జంక్షన్ పనులు త్వరలోనే అరంభమవుతాయన్నారు.

మంత్రి కేటీఆర్‌చే సమీక్ష..

రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ త్వరలో వరంగల్ నగరానికి రానున్నట్లు మర్రి యాదవరెడ్డి చెప్పారు. మహానగర పాలక సంస్థ, కుడా ప్రాజెక్టులపై సమగ్ర సమీక్ష జరుపుతారని వెల్లడించారు. సమావేశంలో కాకతీయ పట్టణభివృద్ధి సంస్థ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, కార్యదర్శి మురళీధర్‌రావు, ఏవో సత్యనారాయణ, లీ అసోసియేట్స్ ప్రతినిధులు రాజీవ్‌శుక్లా పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా రాజు



వరంగల్ టౌన్: హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా కాశిబుగ్గకు చెందిన బేతి రాజు నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ జి.ప్రశాంత్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ చీర భరత్‌కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

నిరుద్యోగ యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

మట్టెవాడ: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్, సోలార్ ప్యానల్ ఇన్‌స్టాలేషన్ టెక్నీషియన్, రిటైల్ మేనేజ్‌మెంట్ రంగంలో ఉచిత శిక్షణతోపాటు ఉపాధి కల్పిస్తామని ఇండియన్ సోషల్ సర్వీస్ ఉపాధి కల్పన కేంద్రం నిర్వాహకుడు ఇమ్మడిశెట్టి దేవేందర్ మంగళవారం తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ శిక్షణకు అర్హులు. మరిన్ని వివరాలకు సెంటర్ కోఆర్డినేటర్ 91779 98599, 94406 91816లో సంప్రదించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా జానపద జాతరలు

వరంగల్ అర్బన్ జిల్లాలో 25న జానపద కళోత్సవం

రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ

వరంగల్ కల్చరల్: తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదు.. జానపద కళలకు తరగని ఖజానా అని పేర్కొంటూ రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ఈ నెలాఖరు వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో జానపద కళా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ చెప్పారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద కళాకారులను గుర్తించి వారిచే కళారూపాలను ప్రదర్శించేలా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కేంద్రాల్లో సమాచార శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని, వీటిలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కళాకారులు కూడా పాల్గొని ప్రదర్శనలు ఇస్తారన్నారు. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ రూరల్ జిల్లాలో జానపద ఉత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు.

అదే విధంగా 24న జనగామ, మహబూబాబాద్, 25న వరంగల్ అర్బన్, 26న జయశంకర్ జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జానపద జాతర నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నెల 31న హైదరాబాద్ రవీంద్రభారతిలో ముగింపు వేడుకలు జరుగుతాయన్నారు. ప్రతీ జిల్లా నుంచి 8 కళాబృందాలు ఎంపిక చేసి ప్రదర్శనలు నిర్వహించేందుకు జిల్లా పర్యాటక సమాచార శాఖ అధికారుల సమన్వయంతో వేడుకలు జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభుత్వం రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జానపద కళాకారులకు ప్రోత్సాహం అందించడం, కళాకారులను సత్కరించడం, కళారూపాలను ప్రదర్శింపజేయడం బాధ్యతగా గుర్తించి వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా జానపద కళా జాతర నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పెద్ద ఎత్తున జరిగే జానపద ఉత్సవాలకు కళాభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చి కళాకారులను ఆదరించాలని కోరారు.

మాజీ మంత్రి సమ్మయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రభుత్వ లాంఛనాలతో పరకాలలో అంత్యక్రియలు

నివాళులు అర్పించిన ప్రముఖులు



సమ్మయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న పొన్నాల లక్ష్మయ్య

పరకాల(వరంగల్ రూరల్ జిల్లా): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి బొచ్చు సమ్మయ్యకు పరకాల ప్రజలు కన్నీటి వీడ్కోలు పలికారు. హైదరాబాద్ నుంచి సోమవారం రాత్రి సమ్మయ్య భౌతికకాయాన్ని పరకాలకు తీసుకువచ్చారు. సమ్మయ్య మృతదేహాన్ని చూసేందుకు ప్రజలు భారీగా తరలివచ్చి కన్నీటిపర్యంతమయ్యారు.

మాజీ మంత్రి సమ్మయ్య మృతిచెందిన విషయాన్ని సీఎం కేసీఆర్ తెలుసుకుని అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని ఆదేశాలు జారీ చేశారు. సమ్మయ్య భౌతికకాయంపై జాతీయ పతాకాన్ని ఉంచి ఊరేగించారు. పట్టణ శివారులోని చలివాగు సమీపంలోని ఆయన సొంత భూమిలో కుటుంబసభ్యులు అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయగా వరంగల్ కమిషనరేట్ నుంచి వచ్చిన డిస్ట్రిక్ గార్డ్స్ బృందం ముందుగా గౌరవవందనం చేసింది. అనంతరం గాలిలోకి మూడు రౌండ్ల కాల్పులను జరిపారు. తదుపరి సమ్మయ్య భౌతికకాయాన్ని తమ ఆచారం ప్రకారం కుమారుడు సుజయ్ కిరణ్ ఆధ్వర్యంలో పూడ్చిపెట్టారు.

నివాళులర్పించిన ప్రముఖులు..

రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పోలీసు కమిషనర్ జి.సుధీర్‌బాబు, ఈస్ట్‌జోన్ డీసీపీ ఇస్మాయిల్, ఆర్డీవో మహేందర్‌జీ, పరకాల ఏసీపీ సుధీంద్ర, డీఎస్పీ సదానందం, ఆర్‌ఎస్‌ఐ సురేష్, పరకాల తహసీల్దార్ హరికృష్ణ, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, దొంతి మాధవరెడ్డి, తాటికొండ రాజయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆరోగ్యం, మోహన్, శ్రీధర్, సాం బారి సమ్మారావు, ఇనగాల వెంకట్రాంరెడ్డి, పెసరు విజయచందర్‌రెడ్డి, ఎస్.సంతోష్‌కుమార్,నాగుర్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు సమ్మయ్యకు నివాళులర్పించారు.

పోలీసు శాఖలో లేఖాస్త్రాల జోరు

ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకుంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్: పోలీసు శాఖలో లేఖాస్త్రాల యుద్ధం సాగుతోంది. తమ అధికారి అత్యంత అవినీతి పరుడంటూ కొందరు సహోద్యోగులు లేఖల్లో ఏకరువు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు పోలీసుల అధికారులు అవినీతి పరులుంటూ కరపత్రాలతో ప్రచారాన్ని మొదలుపెట్టారు. వారం రోజులుగా పత్రికా కార్యాలయాలకు అజ్ఞాత వ్యక్తుల పేరిట లేఖలను పంపుతున్నారు. వరంగల్ రూరల్ జిల్లాకు చెందిన ఓ అధికారి అవినీతి బాగోతమంటూ లేఖలో సవివరంగా పేర్కొన్నారు. ఈస్ట్ డివిజన్‌లోని సబ్ డివిజన్ కేంద్రానికి చెందిన ఇద్దరు అధికారుల మధ్య గొడవలే లేఖల రూపంలో బయటకు వచ్చినట్టు తెలిసింది.

డివిజన్ ప్రాంతానికి చెందిన ఓ అధికారి అక్రమంగా వసూలు చేపట్టారంటూ లేఖలో పేర్కొన్నారు. సంబంధిత పైఅధికారికి, సదరు అధికారికి మధ్య ఉన్న విబేధాలతోనే లేఖలు బయటకు వచ్చినట్టు తెలిసింది. డివిజన్‌లోని ముఖ్యమైన వ్యాపారులు, మద్యం సిండికేట్‌లను నుంచి నెలవారీ మాముళ్లు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. దీంతో పాటు ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఫైనాన్స్ నడిపే నలుగురు కింది స్థాయి సిబ్బందితో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. గుడుంబా, గుట్కాల నిర్మూలన అంటూనే పెద్దఎత్తున మాముళ్లను వసూలు చేస్తూ ప్రభుత్వానికి, పోలీసు శాఖకు చెడు పేరును తీసుకొచ్చారంటూ తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహనాలను సైతం డబ్బులు తీసుకొని మార్చి వేశారని, అధికారి దందాకు అధికార పార్టీ నేత వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు.

ఒకరిని మించి మరొకరు..

తమ అధికారుల ఆగడాలు శృతిమించుతున్నాయంటూ తోటి ఉద్యోగులే లేఖలను రాస్తుండడం పోలీసు శాఖను కలవరానికి గురి చేస్తోంది. ఓ సబ్‌డివిజన్‌లో అధికారుల మధ్య అంతరాన్ని కొందరు ఉద్యోగులు పసిగట్టి రెండు వర్గాలుగా వీడిపోయి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినవస్తున్నాయి. ఓ అధికారి ఏకంగా మఫ్టీలో బైక్‌పై ఓ రాజకీయ నాయకుడి ఇంట్లో అడ్డాపెట్టి వసూలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. ఓ నేత ఇంటిని అడ్డాగా చేసుకొని ఇరుపక్షాల నుంచి కామ్‌గా నొక్కేస్తున్నట్టు తెలిసింది. ఇటీవల స్వగ్రామానికి వెళ్లే క్రమంలో ఓ రాజకీయ నాయకుడి వాహనం తీసుకెళ్లి ప్రమాదానికి గురి చేసి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిసింది.

ఠాణాలకు వచ్చే ఫిర్యాదుదారుల కదలికలపై నిఘా ఉంచడం మాములుగానే అంతటా ఉంటుంది. దీనికి భిన్నంగా ఇక్కడ మాత్రం ఫిర్యాదుదారులతో పాటుగా సిబ్బందిపైన కూడా తీవ్రమైన నిఘా ఏర్పాటు చేశారు. అధికారుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితిలో ఉండడంతో ఎవరి దగ్గరికి ఎవరెవరూ వస్తున్నారో పసిగట్టి సమాచారాన్ని అందించడానికి అధికారులు వేగులను తమ కార్యాలయాల్లో ఏర్పాటు చేసుకున్నారు.

రాజధానికి చేరిన లేఖలు..

వరంగల్ జిల్లాకు చెందిన అధికారి అవినీతి బాగోతంకు సంబంధించిన లేఖలు హైదరాబాద్‌లో ఉన్నతాధికారులకు చేరాయి. వరంగల్ జిల్లాలో అవినీతి అక్రమాలు పెద్దగా జరుగుతున్నాయంటూ లేఖలో పేర్కొనడంతో ఉన్నతాధికారల దగ్గర పెద్ద చర్చనే జరిగినట్టు తెలిసింది.

గతంలో పోలీసు అధికారులపై అవినీతి ఆరోపణలున్నా, అవి బయటకు రాకుండా ఉండేవి. ప్రస్తుతం ఫ్రెండ్లీ పోలీసింగ్ నడుస్తుండడంతో సిబ్బంది సైతం పై అధికారుల ఆగడాలను సహించకలేక లేఖాస్త్రాలను సంధిస్తుండడంతో అక్రమార్కుల్లో గుబులు మొదలైంది. గతంలో సైతం ఇలాంటి లేఖలే వెలుగులోకి వచ్చి పెద్ద దుమారమే లేచింది.

సీరోలు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ కోటిరెడ్డి

కురవి : మండలంలోని సీరోలు పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని రికార్డులను, క్రైం రిపోర్టును అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, ఫిర్యాదు అందిన వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ రాజారత్నం, మరిపెడ సీఐ శ్రీనివాస్, సీరోలు ఎస్సై రమేష్ పాల్గొన్నారు. సీరోలు పోలీస్‌స్టేషన్ తనిఖీకి వచ్చిన ఎస్పీ నంద్యాల కోటిరెడ్డిని మాజీ ఎమ్మెల్సీ వెడవల్లి వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత విశేషాలను ఎస్పీకి వివరించారు.

నిబంధనలకు తూట్లు..

- **ఉపాధి హామీలో అవకతవకలు**
- **గార్ల ఓపెన్ ఫోరంలో బట్టబయలు**

గార్ల : ఉపాధి హామీ పథకంలో నిబంధనలకు తూట్లు పొడిచి అడ్డగోలుగా చెల్లింపులు జరిపినట్లు ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్‌లో వెల్లడైంది. మంగళవారం గార్లలో 2017 ఆర్థిక సంవత్సరంలో చేసిన ఉపాధి పనులపై 11వవిడత సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరం (ప్రజావేదిక) నిర్వహించారు. ఎంపీపీ ఎం.వెంకట్‌లాల్ అధ్యక్షతన జరిగిన ఫోరంలో తనిఖీ సభ్యులు ఆడిట్ వివరాలను ప్రవేశ పెట్టారు. మండలంలో చెరువులు, కుంటల్లో ఉపాధి హామీ పనులను నిర్వహించిన అధికారులు సంబంధిత ఇరిగేషన్‌శాఖ అనుమతులు తీసుకోకుండానే పనులు చేపట్టారని ఇది నిబంధనలకు విరుద్ధమని నివేదికలో తెలిపారు. రైతులకు ఫారం ఫాండ్ తవ్వించినట్లు రికార్డుల్లో మాత్రమే చూపారు తప్ప ప్రత్యక్షంగా ఎక్కడా లేవని తనిఖీలో వెల్లడైంది. ఒకే వర్క్ ఐడీపై పలుమార్లు పనులు చేసి అడ్డగోలుగా బిల్లులు చెల్లించినట్లు వెల్లడైంది. ఈవిషయంపై ఈసీ, ఎస్సార్పీకి మధ్య వాగ్వాదం జరిగింది. అలా చేయవచ్చని ఈసీ చెప్పబోగా నిబంధనలు వర్తించవని ఎస్సార్పీ నవీన్ అభ్యంతరం చెప్పారు. అనంతరం చర్చ మధ్యలోనే ఇంతలో నెలలు గడిచినా ఉపాధి బిల్లులు రావడం లేదని ఏడాది క్రితం చేసిన పనులకు నేటికి కూలీలకు వేతనాలు చెల్లించ లేదని సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీపీ వెంకట్‌లాల్‌కు వినతిపత్రం అందజేశారు. దళిత కాలనీల్లో రోడ్లు వేయాలని ఉపాధి హామీ పథకం నిర్ధేశించినప్పటికీ మండలంలో ఎక్కడా సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు వేసిన దాఖాలాల్లేవని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మురళీ అధికారులను నిలదీశారు. దీంతో స్పందించిన ఏపీడీ లక్ష్మణస్వామి గ్రామపంచాయతీల్లో తీర్మానాలు చేసి దళితవాడల్లో ఫార్మేషన్ రోడ్లు వేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. పుల్లూరు పంచాయతీలో ఉపాధి పనుల్లో అవకతవకలు జరిగాయని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ప్లాంటేషన్ పథకంలో లేని మొక్కలకు గత రెండేళ్ళుగా డబ్బులు చెల్లిస్తున్నారని వారు ఆరోపించగా పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలకు సిఫార్సు చేస్తామని ఎంపీపీ వెంకట్‌లాల్ చెప్పారు. ఓపెన్ ఫోరంలో అధికారుల పాత్ర నామమాత్రం కాగా అన్ని తానై ఎంపీపీ వ్యవహరించడం చర్చనీయాంశమైంది. కార్యక్రమంలో ఏపీడీ లక్ష్మణస్వామి, ఎస్ఆర్‌పీ నవీన్, డీవీసీ నాగేశ్వరావు, హెచ్ఆర్ ప్రవీన్, ఎంపీడీవో అనురాధ, ఏపీవో సుజన్ స్వరూప్, పాల్గొన్నారు.



ఉపాధి హామి పథకం ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకట్‌లాల్

రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత



రైతు శెట్టి రవీంందర్‌కు ట్రాక్టర్ అందజేస్తున్న ఏవో పద్మజ

డోర్నకల్ : తెలంగాణ ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి అన్ని విధాలుగా చేయూతనిస్తుందని వ్యవసాయ అధికారిణి గొర్రె పద్మజ అన్నారు. ఆర్‌కెవివై స్కీం కింద మంజూరైన ట్రాక్టర్‌ను 50 శాతం సబ్సిడీతో మండలంలోని పెరుమాండ్ల సంకీస గ్రామానికి చెందిన శెట్టి రవీందర్‌కు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు వై.కరుణ, రవికుమార్, అరవింద్ పాల్గొన్నారు.

హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలి

కురవి: ద్విచక్రవాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని మరిపెడ సీఐ శ్రీనివాస్ అన్నారు. హెల్మెట్‌పై అవగాహన కోసం మండలంలోని సీరోలు పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రాణం విలువైందని, హెల్మెట్‌తో రక్షణ లభిస్తుందన్నారు. ర్యాలీలో సీరోలు ఎస్సై రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



బైక్ ర్యాలీలో సీఐ శ్రీనివాస్, సీరోలు ఎస్సై రమేష్

వినాయక ఉత్సవాల్లో డీజేలపై నిషేధం



కురవిలో మాట్లాడుతున్న సీఐ ముత్తిలింగం

కురవి : వినాయక ఉత్సవాల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే డీజేలపై నిషేదం విధిస్తున్నట్లు మహబూబాబాద్ రూరల్ సీఐ ముత్తిలింగం అన్నారు. కురవిలోని ఓం ఫంక్షన్ హాల్లో మంగళవారం వినాయక ఉత్సవ కమిటీలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్లకు అడ్డంగా విగ్రహాలను పెట్టవద్దని, రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని, తప్పనిసరిగా ఉత్సవ కమిటీలు అన్నిఅనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

కొత్తగూడ : మండలంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఎస్సై సతీష్ సూచించారు. మంగళవారం నిర్వహకులతో సమావేశం నిర్వహించారు, పోలీసుల అనుమతులు తీసుకోవాలన్నారు. వేడుకలలో అలజడులు సృష్టించవద్దన్నారు. అనుమతులు లేకుండా డీజేలు వాడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

కొత్తగూడ : మానుకోటలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరుతు బీజేవైఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో గిర్దావర్ ఖాదర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మంద కృష్ణమాల మాట్లాడుతూ మానుకోటకు మంజూరైన యూనివర్సిటీని ములుగుకు తరలించేందుకు మంత్రి చందూలాల్, ఎంపీ సీతారాంనాయక్ కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ ప్రాంతాలు, గిరిజన తండాలు అధిక ంగా ఉన్న మానుకోటలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఈసం నరేష్, భూర్క సారంగపాణి, యాదగిరి మురళి, వజ్జ రవి, అప్పారావు, బాబు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించిన సక్రు



గంగారం: గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎంగా బానోతు సక్రు మంగళవారం బాధ్యతలు స్వీరించారు. ఇటివల పాఠశాలని కలెక్టర్ ప్రీతిమీనా తనిఖీ చేసిన విషయం విదితమే. బాధ్యతలు స్వీకరించిన సక్రు మాట్లాడుతూ పాఠశాలలో 270 మంది పిల్లలకు గాను 23 మంది విద్యార్థులు రాలేదని వీరిలో పది మంది పిల్లలకు దీర్ఘకాలంగా పాఠశాలకు రానందున త్వరలో వారి తల్లి తండ్రులకు సమాచారం ఇచ్చి వారి పేర్లు అడ్మిషన్ రిజిస్టర్ నుంచి తొలిగిస్తామన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి

డోర్నకల్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులకు కాంట్రీబ్యూటరీ పెన్షన్(సీపీఎస్) విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంపటి సీతారాములు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టాలని కోరారు. సమావేశంలో శాగర్లమూడి శ్రీధర్, ప్రభుదాస్, శీనయ్య, అరుణాభాయి, రోజ్వీన్, ముత్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులను ఆదుకుంటాం

కురవి : నిరుపేద విశ్వబ్రాహ్మనులను ఆదుకుంటామని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండోజు ఉపేంద్రాచారి అన్నారు. మండలంలోని అయ్యగారిపల్లిగ్రామంలో పెద్దోజు శ్రీనివాసచారి కుటుంబానికి మంగళవారం రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దూదికట్ల రవీంద్రాచారి, చిట్టిమల్ల రఘు, దూదికట్ల శ్రీనివాసచారి, వెంకన్న, సారయ్య, పూర్ణాచారి, ఓంకారచారి పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ఐ మండల కార్యదర్శిగా నాగేశ్వరావు

గంగారం: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల కార్యదర్శిగా ఆశ్రమ పాఠశాల పీడీ ఈసం నాగేశ్వరావు ఎంపిక అయినట్లు ఉమ్మడి మండలాల ఒలంపిక్ అధ్యక్షుడు వజ్జా నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

గంగారంలో ఎంఆర్ వ్యాక్సిన్ కొరత

గంగారం : ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో జిల్లా అధికారులకు నిర్ధిష్టమైన ప్రణాళిక లేకపోవడంతో మంగళవారం మండలంలోని పలు పీహెచ్‌సీలలో ఎంఆర్ వ్యాధి నిరోదక టీకాలకు అంతరాయం ఏర్పడింది. గంగారం పీహెచ్‌సీ పరిధిలో వేలుబిల్లి గ్రామంలో, కోమట్లగూడ పీహెచ్‌సీ పరిదిలో పూనుగొండ్ల, దుబ్బగూడెం గ్రామాలలో సుమారు 550 మందికి వేయాల్సిన టీకాలను గురువారానికి వాయిదా వేసినట్లు గంగారం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసనాయక్ తెలిపారు.

ధర్నాను విజయవంతం చేయాలి

కొత్తగూడ : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 28న ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట చేపట్టిన ధర్నాను విజయంతం చేయాలని ఏటీఎఫ్ మండల అధ్యక్షుడు తుర్స భూమయ్య మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

మాజీ జడ్పీటీసీకి రేవూరి పరామర్శ

కొత్తగూడ: మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ, టీడీపీ జిల్లా నాయకుడు కందిమల్ల మధుసూదన్‌రెడ్డి తల్లి రాములమ్మ సోమవారం మృతి చెందడంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాష్‌రెడ్డి మంగళవారం ఆయనను పరామర్శించారు. రాములమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, సర్పంచ్ భూపతి తిరుపతి, అధికార ప్రతినిధి వెల్దండి వేణు, కట్రోజు భిక్షపతి, హరిలాల్, శ్రీను, రాళ్ళబండి సత్యనారాయణ ఉన్నారు.

తహసీల్దార్ ఎదుట ఐదుగురి బైండోవర్

బయ్యారం : గతంలో గుడుంబా తయారు చేసి విక్రయించిన ఐదుగురిని మంగళవారం తహసీల్దార్ రామక్రిష్ణ ప్రసాద్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ కుమారస్వామి మంగళవారం తెలిపారు.

గుండెపోటుతో రైతు మృతి

బయ్యారం : గుండెపోటుతో రైతు కొత్త భిక్షం(53) మంగళవారం మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు కథనం ప్రకారం.. బయ్యారంనకు చెందిన భిక్షం పొలంలో ఎరువులు చల్లుతుండగా చాతి నొప్పితో బాధపడుతూ కళ్లు తిరిగి పడిపోయాడు. గమనించిన స్థానికులు స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యుడి సూచన మేరకు 108లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాంచంద్రునాయకే కాంగ్రెస్ అభ్యర్థి

డోర్నకల్ : 2019 అసెంబ్లీ ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జాటోతు రాంచంద్రునాయక్ పేరును అధిష్ఠానవర్గం ఎప్పుడో ప్రకటించిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరంసోత్ బిక్నానాయక్ అన్నారు. మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాంచంద్రునాయక్ గెలుపుకోసం ఇప్పటి నుంచే కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ధరంసోత్ జగదీష్, అచ్చమ్మ, నూనావత్ శ్రీను, కోబల్‌నాయక్, తలారి రవికాంత్, ప్రవీన్, దోమల లక్ష్మణ్, సాధనాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

"ఇది రైతుల ప్రభుత్వం. రైతులకు మేలు చేయడమే మా లక్ష్యం. రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది" ఇదీ సీఎం కేసీఆర్ ప్రకటన. కానీ వ్యవసాయ మార్కెట్లలో ఉన్న పరిస్థితిని చూస్తే చెప్పిన మాటలకు, చేసిన చేతలకు పొంతన కుదరడం లేదు. మార్కెటింగ్ చట్ట సవరణకు ప్రయత్నాలు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తున్నామనే ప్రకటనలు అన్నదాతల్లో భవిష్యత్తుపై ఆశలు రేకెత్తిస్తున్నా.. మౌలిక సమస్యలు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంటున్నాయి. రైతులు పంటను మార్కెట్‌యార్డులకు తెచ్చినప్పటి నుంచి.. దాన్ని అమ్ముకొని ఇళ్లకు పయనమయ్యే సరికి వారి తల ప్రాణం తోకకొస్తోంది. యార్డుల్లో సిబ్బంది కొరతే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది.



మార్కెట్ యార్డుల్లో సిబ్బంది లేక ఇబ్బంది

- ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యవసాయ మార్కెట్లలో భర్తీకి నోచుకోని 60 శాతం పోస్టులు
- ఉద్యోగ నోటిఫికేషన్లలో మార్కెటింగ్‌శాఖ ఊసే లేకపాయె..
- సిబ్బంది కొరతతో పంటను మార్కెట్‌కు తెచ్చే రైతులకు అసౌకర్యం

వరంగల్ టౌన్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఉన్నాయి. వాటిలో 230 మంది ఉద్యోగులు పనిచేయాల్సి ఉంది. ఇది 20 ఏళ్లకిందటి మాట. పోనీ అదే లెక్కన తీసుకున్నా.. ఇప్పుడు పనిచేస్తున్న ఉద్యోగులు 100 మందే ఉన్నారు. ఇంకా 130 మంది ఉద్యోగులను ప్రభుత్వం భర్తీ చేయాల్సి ఉంటుంది. గత పదేళ్లలో మార్కెట్ కమిటీలలో పనిచేస్తున్న ఉద్యోగులు రిటైరవుతున్నారే తప్పా... కొత్తగా రిక్రూట్‌మెంట్ జరిగిన దాఖలాలే లేవు. అలాంటప్పుడు రైతులకు ఎలా సేవలు అందించగలుగుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఢంకా బజాయిస్తూ వస్తోంది. ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన లక్ష ఉద్యోగాల భర్తీలోనూ మార్కెటింగ్ శాఖ పేరు మచ్చుకైనా కనిపించకపోవడం గమనార్హం.

ఉద్యోగులపై పనిభారం..

వ్యవసాయ మార్కెట్ కమిటీలలో గత పదేళ్లుగా ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం పడుతోంది. ఉద్యోగుల్లో నెలకు ఇద్దరు, ముగ్గురు పదవీ విరమణ చేస్తుండటంతో ఉన్నవారిపై మరింత పనిభారం పడుతుంది. వందమంది చేయాల్సిన పనిని 40 మంది చేయాలంటే పని ఒత్తిడి ఏమేరకు ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. పని ఒత్తిడితో చాలామంది ఉద్యోగులు ఇప్పటికే అనారోగ్యం బారిన పడి సతమతమవుతున్నారు.

పత్తి సీజన్‌కు సన్నద్ధత ఏదీ?

ఉమ్మడి జిల్లాలోని సాగుభూమిలోని 60శాతం విస్తీర్ణంలో పత్తి పంటే సాగవుతోంది. దీంతో సాధారణంగా ఈసారి పత్తి దిగుబడి భారీగా ఉంటుందని, మార్కెట్ యార్డులు తెల్లబంగారంతో నిండిపోతాయని అంచనా వేస్తున్నారు. మళ్లీ భారీ మొత్తంలో పత్తి పంట మార్కెట్లను పోటెత్తే అవకాశాలే అధికం. కాగ మార్కెట్ కమిటీలలోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి వరంగల్ వ్యవసాయ మార్కెట్లలో ఖాళీ పోస్టుల వివరాలు

మార్కెట్ కమిటీ	మొత్తం	ప్రస్తుతం	ఖాళీలు
వరంగల్	109	46	63
నర్సంపేట	14	6	8
పరకాల	8	3	5
నెక్కొండ	3	3	0
ఆత్మకూర్	3	1	2
వర్ధన్నపేట	7	3	4
మానుకోట	14	5	9
కేసముద్రం	21	11	10
తొర్రూరు	8	3	5
జనగామ	15	8	7
ఘన్‌పూర్	6	2	4
కొడకండ్ల	5	2	3
ములుగు	13	5	8
కాటారం	4	2	2
మొత్తం	**230**	**100**	**130**

ఉన్న ఉద్యోగులతోనే లాక్కొస్తూ..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 14 వ్యవసాయ మార్కెట్ కమిటీలలో మొత్తం 230 మంది పనిచేయాలి. కానీ 100 మంది ఉద్యోగులతోనే లాక్కొస్తున్నారు. ఉద్యోగులను బుజ్జగిస్తూ, భయపెడుతూ మొత్తానికి కాలం వెళ్లదీస్తున్నారు. ఏదో.. చేతనైనకాడికి రైతులకు సేవలందించేందుకు అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్‌లో..

ఆసియాలో అతిపెద్దదిగా పేరుగాంచిన వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో మొత్తం అవసరమైన పోస్టులు 109. కాగా, ప్రస్తుతం విధుల్లో ఉన్నది మాత్రం 46 మందే. మిగతా 63 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. అంటే సగానికి సగం మందే సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నమాట. ఈ మార్కెట్ నుంచి సర్కారుకు ఏటా రూ.20 కోట్లకుపైగా ఆదాయం సమకూరుతున్నా ఖాళీ పోస్టుల భర్తీకి చొరవ చూపకపోవడం గమనార్హం.

108, 104 వాహనాల ద్వారా పౌరులకు సంచార వైద్యం అందుతున్న సంగతి తెలిసిందే. ఇకపై ఈ తరహా మొబైల్ వైద్యసేవలు పశువులకూ అందనున్నాయి. అత్యవసర వైద్యసేవలు అందక మూగజీవాల మృత్యువాతకు అడ్డుకట్ట వేసే దిశగా ఈ తరహా సేవలకు శ్రీకారం చుట్టనున్నారు. ఏదేమైనప్పటికీ పశు వైద్యం పాడి రైతుల దరిచేరే తరుణం ఆసన్నమవనుండటం హర్షదాయకం. ఈనెలాఖరులోగా సీఎం కేసీఆర్ సంచార పశువైద్య వాహనాల సేవలను ప్రారంభించనున్న నేపథ్యంలో కథనమిది.



మూగజీవాల దరికి వైద్య సిరి

- త్వరలో అందుబాటులోకి రానున సంచార పశువైద్య సేవలు
- ఉమ్మడి జిల్లాకు 10 వాహనాల కేటాయింపు
- తొలి విడతలో అర్బన్‌కు మొండిచెయ్యి
- పాడిరైతులకు తప్పనున్న తిప్పలు

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 14 పశువైద్యశాలలు ఉన్నాయి. పశు పర్యవేక్షణ కేంద్రాలు, గ్రామీణ పశు వైద్య కేంద్రాలు 225 దాకా ఉన్నా, వాటిలో కనీస సౌకర్యాలు లేవు. పశువైద్యులు, సిబ్బంది తగిన సంఖ్యలో లేరు. చాలా కేంద్రాలకు సొంత భవనాలు లేవు. పశువులకు వేసే మందులను నిల్వచేసే రిఫ్రిజిరేటర్లు లేవు. సంచార పశువైద్య వాహనాల్లో మందులను నిల్వ చేసే ఏర్పాట్లు కూడా ఉండొచ్చని భావిస్తున్నారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున సంచార పశు వైద్య వాహనాలను కేటాయించాలని రాష్ట ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ఉమ్మడి వరంగల్ జిల్లాకు మొత్తం 12 వాహనాలు అందాల్సి ఉంది. ఒక్కో వాహనం ద్వారా నియోజకవర్గం పరిధిలో నాలుగు మండలాల్లోని పశువులకు వైద్యసేవలు అందుతాయి. తొలి విడతలోనే వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి(జయశంకర్) జిల్లాలకు ఈ వాహనాలు అందనున్నాయి.

'అర్బన్' జిల్లాకు మొండిచెయ్యేనా?

- సంచార పశువైద్య వాహనాల పంపిణీ విషయంలో వరంగల్ అర్బన్ జిల్లాకే ప్రభుత్వం మొండిచెయ్యి మిగిల్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు కారణం అర్బన్ జిల్లా పరిధిలో పూర్తిస్థాయి గ్రామీణ నియోజకవర్గాలు లేకపోవడం. పైగా ఈ జిల్లాలో పశు సంపద మిగతా జిల్లాల కన్నా తక్కువగా ఉండడం.
- అర్బన్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నప్పటికీ వీటిలో 7 రూరల్ మండలాలు వేరే జిల్లాల పరిధిలోని నియోజకవర్గాల్లో ఉన్నాయి.
- వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో ఉన్న భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాలు సిద్ధిపేట జిల్లా పరిధిలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్నాయి.
- కమలాపూర్ మండలం కరీంనగర్ జిల్లా పరిధిలోని హుజూరాబాద్ నియోజవర్గంలో ఉంది.
- ఐనవోలు, హసన్‌పర్తి మండలాలు అర్బన్ జిల్లా పరిధిలో ఉన్నా.. ఇవి రెండూ వరంగల్ రూరల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉన్నాయి.
- ధర్మసాగర్, వేలేరు మండలాలు అర్బన్ జిల్లా పరిధిలోనే ఉన్నా... ఇవి రెండూ జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోకి వస్తాయి.
- ఖిలా వరంగల్, వరంగల్, హన్మకొండ, కాజీపేట మండలాలు పూర్తిగా అర్బన్‌మయమైన వరంల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో ఉన్నాయి. ఈ రెండింటిలోనూ పశు సంపద అతితక్కువ. ఈ లెక్కన తొలివిడతలో ఈ రెండు నియోజకవర్గాలకు పశు సంచార వైద్యవాహనాల కేటాయింపు దాదాపు లేనట్టేనని తెలుస్తోంది. ఇటీవల జరిగిన అధికారుల వీడియో కాన్ఫరెన్స్‌లోనూ దాదాపు ఇదే విషయం స్పష్టమైంది.

అధునాతన సాంకేతికతతో..

సంచార పశువైద్యశాలల నిర్వహణకు 104 వాహనాల తరహాలో ఆధునిక వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు. అన్ని రకాల అత్యవసర మందులను అందుబాటులో ఉంచుతున్నారు. అంబులెన్సులను జీపీఆర్‌ఎస్‌తో అనుసంధానం చేస్తున్నారు. దీంతో వాహనం ఎక్కడ ఉందో, ఎక్కడ చికిత్స అందిస్తోందో ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది. ఉపగ్రహ సేవలను కూడా పశువైద్య వాహనాలు సేవలు అందించే ప్రదేశాన్ని తెలుసుకునేందుకు వినియోగించనున్నారు. దీనికి సంబంధించిన ఒప్పందాలు రాష్ట్రస్థాయిలో ఇప్పటికే పూర్తయ్యాయి.


ఉమ్మడి వరంగల్ జిల్లాలో...

పశు వైద్యశాలలు	14
పశు పర్యవేక్షక కేంద్రాలు	107
గ్రామీణ పశువైద్య కేంద్రాలు	116
సంచార పశువైద్య కేంద్రాలు	2

టోల్ ఫ్రీ నెంబర్ 1962


సంచార పశువైద్య వాహనాలు అవసరమున్న వారి కోసం ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబర్ 1962ను కేటాయించింది. అత్యవసర పశువైద్య సేవల కోసం ఈ నెంబర్‌కు పాడిరైతులు ఫోన్ చేస్తే వాహనం గ్రామాలకు చేరుకొని, వైద్య సేవలు అందిస్తుంది. వాహనాలను నియోజకవర్గ కేంద్రాల్లోనే నిలుపుతారు. నిర్ణీత తేదీల ప్రకారం రోజువారిగా గ్రామాల్లో పశువులకు వైద్య సేవలు అందిస్తాయి సంచార వాహనాలు.

తొలి విడతలో రాకపోవచ్చు



పశుసంపద తక్కువగా ఉండటంతో వరంగల్ అర్బన్ జిల్లాకు తొలి విడత పశుసంచార వాహనాల కేటాయింపు జరగకపోవచ్చు. అయితే ఈ వాహనాల నిర్వహణకు సంబంధించి కార్యాలయం ఏర్పాటుకు వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలోని పాత పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని సమకూర్చనున్నాం. మారుమూల ప్రాంతాల్లోని పాడిరైతులకు సంచార పశువైద్య వాహనాలు ఎంతో ఉపయోగపడతాయి.

- ఎం.భిక్షపతి, వరంగల్ అర్బన్ జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి



మౌనిక.. జీవన్మరణ పోరాటం

- లివర్ పూర్తిగా చెడిపోవడంతో తీవ్ర అనారోగ్యం
- కాలేయ దానానికి ముందుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ
- శస్త్రచికిత్స చేయించే స్థోమత లేని వైనం
